## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:354 | బుధవారం జూలై 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మోదీ సెల్ఫీ వీడియో తొలగింపు..

### క్షమాపణలు చెప్పిన మెటా

- విద్యార్థి నిరసనలను ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ పోస్టు చేసిన సెల్ఫీ వీడియోను తొలగించడంపై సోషల్ మీడియా దిగ్గజం మెటా క్షమాపణలు చెప్పింది




## విద్యార్థులపై పోలీసుల తీరు సరికాదు: ప్రియాంకా గాంధీ

యాంటీ–పేపర్ లీక్ బిల్లు పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వినియోగించడాన్ని, లాఠీఛార్జి చేయడాన్ని తప్పుబట్టారు. ఆయుధాలు ప్రయోగించడానికి వారేమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. విద్యార్థుల మీద పోలీసుల దౌర్జన్యంపై ప్రధాని మోదీ.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేజి 2లో ▶



# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

## అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య



- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకి విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్‌ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం





## లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

- క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలు
- విద్యా వ్యవస్థలో లోకేష్ సంస్కరణలు ప్రశంసనీయం
- పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం ముగింపు కాదు
- మహిళలు ఆర్థికంగా ఉంటే కుటుంబం సంతోషం
- కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం పర్యటనలో భాగంగా పిఇఎస్ వైద్య కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేజి 2లో ▶

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్




## కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో నిర్లక్ష్యం సహించను
- తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- ప్రతి పంటకు బీమా నమోదు కలెక్టర్లదే బాధ్యత
- నిరంతరం పర్యవేక్షణకు ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ఏడాదికి సరిపడా పశుగ్రాసం అందుబాటులో ఉంచాలి
- ఆగస్టు 3 నుంచి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
- రైతు సేవా కేంద్రాల స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు
- అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలి







# సంపాదకీయం

## జమ్మూ--కశ్మీర్‌లో వాగ్దాన వంచన



జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర హోదా నిరుడు కురిసిన హిమసమూహమేనా? భారత రాజ్యాంగ అధికరణ 370ని రద్దు చేసి, జమ్మూ--కశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చివేసిన చరిత్రకు 5 ఆగస్టు 2026న ఏడు సంవత్సరాలు పూర్తవుతాయి. రానున్న ఈ ఏడవ వార్షికం సందర్భంగా జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను పునరుద్ఘాటించేందుకు ఆ కేంద్ర పాలిత ప్రాంత అధికార పక్షం నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ఈ నెల 20న న్యూఢిల్లీలో ఒక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్‌సీకి పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (కశ్మీర్ లోయలో ప్రభావ ప్రాబల్యాలు ఉన్న పార్టీ) నుంచి తోడ్పాటు లభించలేదు. 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు ఎన్‌సీ నిరసన పట్ల ఉదాసీనత చూపాయి. అసలు ఈ జూలై 20న న్యూఢిల్లీలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించడమే వివేకవంతమైన నిర్ణయం కాదు. ఎందుకంటే అదే రోజున కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు మేరకు విద్యార్థులు, యువజనులు ఢిల్లీ వీధులలో పోటెత్తారు. పోలీసులు వారి పట్ల పాశవికంగా ప్రవర్తించారు. ఆ రోజు మీడియా దృష్టి అంతా ఈ నిరసన ప్రదర్శన, పోలీసులు దానిని అణచివేసిన తీరుపైనే కేంద్రీకృతమై ఉన్నది.

జూలై 20 నిరసనతో జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ మళ్లీ ప్రజల్లో పెద్ద చర్చనీయాంశమవుతుందని నేషనల్ కాన్ఫరెన్స్ ఆశించింది. అయితే ఆ నిరసన ప్రభావ శూన్యంగా మిగిలిపోయింది. అయినప్పటికీ ఆ అపరిష్కృత డిమాండ్ దేశం ముందు ఒక అతి ముఖ్యమైన ప్రశ్నగా ఉన్నది. భారతదేశ చరిత్రలో ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా తగ్గించి వేయడమనేది ప్రప్రథమంగా జమ్మూ--కశ్మీర్ విషయంలోనే జరిగింది. ఆగస్టు 5, 2019న ఇది సంభవించినప్పుడు కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మాటను అందరూ విశ్వసించారు. అయితే ఏడు సంవత్సరాలు గడిచినా ఆ వాగ్దానం ఒక మాటగా మాత్రమే మిగిలిపోయింది. ఈ దురదృష్టకర పరిణామం ఆ ప్రాంత ప్రజలకే కాకుండా ప్రజాస్వామికవాదులైన సమస్త భారతీయులకూ దిగ్భ్రాంతి, వ్యాకులత కలిగిస్తోందనడంలో సందేహం లేదు.

కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ విషయమై కేంద్ర ప్రభుత్వ వాగ్దానాల వివరాలను ఏప్రిల్ 2024లో కశ్మీర్ టైమ్స్ అనే స్వతంత్ర వెబ్‌సైట్ ప్రచురించింది. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేసిన రెండు నెలలకు (అక్టోబర్ 2019లో) కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, 'సాధారణ పరిస్థితులు నెలకొన్న వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని' చెప్పారు. అదే ఏడాది డిసెంబర్‌లో రామ్ మాధవ్ (ఆనాడు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి) కశ్మీర్‌కు 'త్వరలోనే' రాష్ట్ర హోదా పునరుద్ధరణ అవుతుందని ఉద్ఘాటించారు. ఫిబ్రవరి 2021లో 'కశ్మీర్‌కు తగిన తరుణంలో పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పారు. అక్టోబర్ 2021లో కశ్మీర్‌ను సందర్శించిన అమిత్‌షా 'రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి నిస్తామని ఉద్ఘాటించారు. జనవరి 2022లో అమిత్‌షా ఇలా చెప్పారు: 'నియోజకవర్గాల పునర్విభజన ప్రారంభమయింది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. కశ్మీర్‌లో పరిస్థితులు యథాస్థితికి వచ్చిన వెంటనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని లోక్‌సభకు హామీ ఇచ్చాను.' పదమూడు నెలల అనంతరం ప్రభుత్వ అనుకూల టీవీ చానెల్ నొకదానికి ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ 'అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని స్పష్టంగా చెప్పాను' అని అమిత్‌షా అన్నారు. 2022లో జమ్మూ--కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. జమ్మూ ప్రాంతంలో ఆరు కొత్త నియోజకవర్గాలు ఏర్పడగా కశ్మీర్ లోయలో ఒకటి మాత్రమే అదనంగా ఏర్పడింది. 2024 సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. నాలుగు నెలల ముందే ఉధాంపూర్--దోడాలో ఆ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్నికల అనంతరం కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనతో ప్రత్యర్థి పక్షాల ఓట్లు చీలిపోయి తమకు లబ్ధి చేకూరుతుందని మోదీ, అమిత్‌షాలు విశ్వసించారన్నది స్పష్టం. అయితే వారి విశ్వాసం వమ్మయింది. ఇండియా కూటమి గెలుపును అడ్డుకోవడంలో వారి వ్యూహాలు విఫలమయ్యాయి. మొత్తం 90 నియోజకవర్గాలలో 49 ఇండియా కూటమికి దక్కాయి. వీటిలో 42 నేషనల్ కాన్ఫరెన్స్ గెలిచిన స్థానాలు. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల తీర్పును గౌరవించేందుకైనా కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చిత్తశుద్ధి చూపారా? లేదు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తప్పక ఇస్తామని మార్చి 2025లో అమిత్‌షా న్యూఢిల్లీలో అన్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో కూడా 'తగిన సమయం'లో కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు.

ఈ హామీలలో ఏ ఒక్కదానినీ నెరవేర్చలేదని మరి చెప్పనవసరం లేదు. ఆ వాగ్దానాలలోని భాషను నిశితంగా పరిశీలించండి. ఉద్దేశపూర్వకంగానే అది అస్పష్టంగా, సందిగ్ధంగా ఉన్నట్టు అర్థమవుతుంది. 'సాధారణ పరిస్థితులు', 'త్వరలో', 'సరైన సమయంలో', 'తగిన తరుణంలో'-- వీటిల్లో ఏ ఒక్కటైనా ఎట్టకేలకు ఆసన్నమయిందని ఎవరైనా ఎలా నిర్ణయించగలరు? కశ్మీర్‌కు న్యాయబద్ధమైన పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరణను జాప్యం చేసేందుకే పాలకులు ఇలా మాట్లాడుతున్నారనేది స్పష్టం.

2019 ఆగస్టు నుంచీ జమ్మూ--కశ్మీర్ ప్రజల ప్రజాస్వామిక హక్కులను న్యూఢిల్లీ పాలకులు పూర్తిగా అలక్ష్యం చేస్తున్నారు. ఈ జూలై తొలి రోజుల్లో అనంతనాగ్‌లో ఉగ్రవాద దాడిలో పోలీస్ కానిస్టేబుల్ ఒకరు చనిపోయారు. ఆ ఘటనకు బాధ్యులు అనే ఆరోపణతో 2500 మందిని అరెస్ట్ చేశారు! కశ్మీర్‌లో ప్రజాస్వామిక హక్కులపై మోదీ ప్రభుత్వానికి ఇసుమంత గౌరవం కూడా లేదనడానికి ఇంతకంటే మరో తార్కాణమేముంటుంది? ఒక వ్యక్తి దుర్మరణానికి ఇన్ని వేల మందిని నిందితులుగా పరిగణించడం న్యాయమేనా? ఇంతమంది పౌరులను ఒక వ్యక్తి హత్య కేసులో అనుమానించడానికి.. భారత రాజ్యాంగానికి ఏ వ్యాఖ్యానం సమ్మతిస్తుంది? రాజ్యాంగపరమైన ఈ ప్రశ్నకు సమాధానం లభించదు. ఎందుకంటే అది స్పష్టంగా పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన, సందేహం లేదు.

2024 అసెంబ్లీ ఎన్నికలలో 64శాతం మంది ఓటర్లు తమ ప్రజాస్వామిక హక్కును వినియోగించుకున్నారు. కశ్మీర్‌లో ఇది రికార్డు స్థాయి పోలింగ్. జమ్మూ--కశ్మీర్ ప్రజలు బహుళ--పార్టీ ప్రజాస్వామ్యాన్ని గట్టిగా కోరుకుంటున్నారని, కనుకనే మున్నెన్నడూ లేని విధంగా అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నారని స్పష్టమవుతుంది. నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ ప్రజా తీర్పును ధిక్కరిస్తోంది, అపహసిస్తోంది. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు తిరస్కరిస్తోంది.

1950--2019 సంవత్సరాల మధ్య జమ్మూ--కశ్మీర్ భారత గణతంత్ర రాజ్యంలో ఒక పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నది. అదేకాలంలో భారత్‌లో అంతర్భాగాలుగా ఉన్న తొమ్మిది హిమాలయ ప్రాంతాలు రాష్ట్ర ప్రతిపత్తిని సాధించుకున్నాయి. అప్పటివరకు ఆ ప్రాంతాలకు రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించడమనేది ఆచరణీయం కాని విషయంగా భావించేవారు. ఆ రాష్ట్రాలు: అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, మేఘాలయ, సిక్కిం, త్రిపుర, మణిపూర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్. గమనార్హమైన విషయమేమిటంటే ఈ తొమ్మిది రాష్ట్రాలలోను జమ్మూ--కశ్మీర్‌లో కంటే తక్కువ జనాభా ఉన్నది. నిజానికి పలు హిమాలయ రాష్ట్రాలలో చాలా చాలా తక్కువ జనాభా మాత్రమే ఉన్నది. అయినా ఆ ప్రాంతాలన్నీ రాష్ట్ర ప్రతిపత్తిని పొందాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన వాటి ప్రభుత్వాలు నిజమైన అధికారాలు చలాయిస్తున్నాయి. మరి జమ్మూ--కశ్మీర్‌లో ఆగస్టు 2019 నుంచి ప్రజాస్వామికంగా ఎన్నికవ్వని లెఫ్టినెంట్ గవర్నర్ ఒక వైస్రాయిలా పరిపాలిస్తున్నాడు. న్యూఢిల్లీ పాలకులకు

## మహిళలపై వైసీపీ చిన్నచూపు నిదర్శనం

ప్రభుత్వంపై విమర్శలు చేసే వైసీపీ మహిళా నేతలు రోజా, విడదల రజిని, వరుదు కల్యాణి, శ్యామల ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకుడు తప్పు చేస్తే మౌనంగా ఉండటం సరికాదన్నారు.

**వరకట్న వేధింపులపై ఆగ్రహం**

వరకట్న దురాచారాన్ని అరికట్టాలని పోరాటాలు జరుగుతుంటే, మాజీ మంత్రి ఇంట్లోనే వేధింపులు జరగడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రశ్నించిన మహిళలపై సోషల్ మీడియాలో క్యారెక్టర్ అసాసినేషన్ చేయించడం వైసీపీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. దేవుళ్ల దగ్గర ప్రమాణాలు చేసి అబద్ధాలు చెప్తే శిక్ష తప్పదని హెచ్చరించారు.

**బాధితురాలికి మద్దతు**

గతంలో కూడా పలువురు వైసీపీ నేతలు మహిళలను అవమానించేలా ప్రవర్తించారని సుజాత ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని చెప్పారు. వైఖరి మార్చుకోకపోతే డిపాజిట్లు కూడా దక్కవని, బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ తరపున పోరాడతామని తెలిపారు.

## సీఎం చేతిలో బ్లాక్ మెయిలింగ్ సాధనంగా హైడ్రా: కేటీఆర్

ఢిల్లీ: అధికార పార్టీ నేతల అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రాపై హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు.

"హైడ్రా తొమ్మిది తలల విష సర్పమని హైకోర్టు చెప్పింది. సీఎం చేతిలో హైడ్రా బ్లాక్ మెయిలింగ్ సాధనంగా మారింది. మంత్రులు పొంగులేటి, వివేక్‌తో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఇళ్లు ఎందుకు కూల్చట్లేదు?బడా బాబులను వదిలి పేదల ఇళ్ల జోలికే ఎందుకు వెళ్తున్నారు? ఒక్క ఇల్లు కట్టకపోయినా.. వేల ఇళ్లు కూల్చివేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హైకోర్టు సూచనలతో హైడ్రాను రద్దు చేసి బంగాళాఖాతంలో విసిరేస్తాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కేటీఆర్ భేటీ**

అంతకుముందు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కేటీఆర్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన పలు రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మనోహరాబాద్-సిద్దిపేట-సిరిసిల్ల-వేములవాడ-కొత్తపల్లి రైల్వే లైన్‌ను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గానికి అత్యంత కీలకమైన 151 కి.మీ మనోహరాబాద్-సిద్దిపేట-సిరిసిల్ల-వేములవాడ-కొత్తపల్లి న్యూ బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిలిచిపోయిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కిందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,జూలై28: ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మోదీ సెల్ఫీ వీడియో తొలగింపు..

మొదటి పేజీ తరువాయి

సాంకేతిక సమస్య కారణంగా తమ ప్లాట్‌ఫామ్ వేదికగా అది కొద్దిసేపు కనిపించలేదని వెల్లడించింది. దీనివెనక ఎలాంటి ఉద్దేశపూర్వక నియంత్రణ చర్యలు లేవని వివరణ ఇచ్చింది. "పొరపాటుగా ఆ కంటెంట్ తొలగింపునకు గురైంది. వెంటనే దానిని పునరుద్ధరించాం" అని మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందని తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ మంత్రిత్వ శాఖ మెటా, ఇన్‌స్టాగ్రాం ఉన్నతస్థాయి అధికారులకు సమన్లు ఇచ్చింది.

మైనర్లు, నేరాభియోగాలు లేనివారిని విడుదల చేయండి.. విద్యార్థుల ఆందోళనపై సుప్రీం

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ప్రధాని మోదీ (గాఖీ వీశీఎఱ) సెల్ఫీ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేశారు. "స్నేహితులారా.. పేపర్ లీక్ అనేది సాధారణ అంశం కాదని నాకు తెలుసు..' అంటూ సాగిన ఈ జెన్-జీ (+వళ్ర) స్టైల్ సెల్ఫీ నెట్టింట్లో వైరల్ అయింది. ఇది మంగళవారం తెల్లవారుజామున కొద్దిసేపు కనిపించలేదు. తర్వాత అందుబాటులోకి వచ్చింది.

## విద్యార్థులపై పోలీసుల తీరు సరికాదు: ప్రియాంకా గాంధీ

మొదటి పేజీ తరువాయి

దేశయువత తమ ప్రజాస్వామ్య హక్కులను శాంతియుతంగా వినియోగించుకుంటుండగా.. వారిపై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు.

విద్యార్థుల నిరసనను ఆయుధాలతో అణచివేయాలని పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పేపర్ లీక్‌ల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రుల బాధ ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు.

విద్యామంత్రిగా ఆయన్ను అంగీకరించరు - రాహుల్

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన్ను ఈ దేశ మహిళలు అంగీకరించరని అన్నారు.

## కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 28 :**

ఎల్ నినో కష్టకాలంలో రైతులకు సరైన సమాచారం, సహకారం అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు, రాబోయే మూడు నెలల్లో కూడా లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని అధికారులు వివరించారు. పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

**పంటల బీమా తప్పనిసరి**

రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించినట్లు అధికారులు చెప్పగా, బోర్ల ఆధారంగా పంటలను కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఆగస్టు 3 నుంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వేసిన ప్రతి పంటకూ బీమా నమోదు చేయించాలని, లేకపోతే కలెక్టర్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

**ఏడాదికి సరిపడా పశుగ్రాసం**

తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఐదు నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఎల్ నినో ప్రభావం సుదీర్ఘంగా ఉండే అవకాశం ఉన్నందున ఏడాదికి సరిపడా పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు.

**ఎల్ నినో కంట్రోల్ రూమ్**

ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాలు, పంటల పరిస్థితిని పరిశీలించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించాలని స్పష్టం చేశారు. ముందుగానే సమాచారం ఇస్తే రైతులకు పెట్టుబడి వృథా కాదని పేర్కొన్నారు.

**పాల ఉత్పత్తి తగ్గకూడదు**

పశువులకు దాణా కొరత రాకూడదని, పాల ఉత్పత్తి ఏమాత్రం తగ్గకూడదని సీఎం హెచ్చరించారు. విజ్ఞాన భారత్ సంబంధిత పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల సేవలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**ఆర్ఎస్కే స్థాయిలో కమిటీలు**

రైతు సేవా కేంద్రాల సిబ్బంది కన్వీనర్లుగా కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి జిల్లాకు ఒక మొబైల్ రైతు బజార్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**కార్యక్రమంలో భాగస్వామ్యం**

ఈ సమీక్షా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి



లక్ష్య సాధనలో ముందుకు వెళ్లడంపైనే యువత దృష్టి పెట్టాలని, క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని సూచించారు.

**టెక్నాలజీ వినియోగం**

పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని భువనేశ్వరి కోరారు. విద్యార్థులు పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలని, టెక్నాలజీని విజ్ఞాన పెంపొందింపునకు మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందుతోందని, తల్లికి వందనం పథకం విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో వేలాది మంది విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని అభినందించారు.

**మహిళల ఆర్థిక స్వావలంబన**

అగరం గ్రామంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించిన భువనేశ్వరి, కుప్పం ప్రజలే తమ కుటుంబమని చెప్పారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థిక లబ్ది పొందాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 28, 2026: తెలంగాణ**





రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వరి సాగు కష్టతరమైన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. వరి సాగు మినహా పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

తాండూర్ మండలం ద్వారకాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ జ్యోత్స్న, ల్యాండ్ సర్వే ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తు భూ లావాదేవీలకు సంబంధించి మ్యాపు లో మార్పులు తప్పనిసరిగా నవీకరించడం జరుగుతుందని, గ్రామంలో దాదాపు 90 శాతం భూములకు శాశ్వత పరిష్కారం జరిగిందని, మిగిలిన భూమి న్యాయస్థానంలో కొనసాగుతున్న వివాదాల తీర్పు అనంతరం పరిష్కారం అవుతుందని తెలిపారు. రీ సర్వే అనంతరం అసలైన అర్హుల పేరిట భూ రికార్డులు ఉంటాయని, నక్షా పకడ్బందీగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం తాండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి అంజయ్య, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సుష్మ లతో కలిసి రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులు ప్రభుత్వ సూచనల ప్రకారం పంట సాగు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

**●ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి**

**●రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**●నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి**

**●అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఁ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు.

రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు.

రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడతాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

## ముద్ర జ్వాలామాలిని అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

**హనుమకొండ, జూలై 28: (జనసముద్రం)**





వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు మంగళవారం 14వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం తిథి మండల దేవతా యజ్ఞంలో భాగంగా కాళీ క్రమానుసారంగా అమ్మవారి ఉత్సవమూర్తులకు ఇచ్ఛాశక్తి స్వరూపమైన ముద్రా అలంకారం, షోడశీ క్రమానుసారంగా జ్ఞానశక్తి స్వరూపమైన జ్వాలామాలినీ అలంకారం నిర్వహించి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. చతుర్దశి తిథి అధిదేవత అయిన ముద్రా రూపంలో అమ్మవారు భక్తుల కోరికలను తీర్చి సంతోషాన్ని ప్రసాదిస్తారని శాస్త్రాలు పేర్కొంటాయని ఆలయ పండితులు వివరించారు. కోరుకున్న మనోరథాలు నెరవేరేలా అనుగ్రహించే తల్లిగా భక్తులు అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా సమితి సభ్యులు జి.కె. రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీతకు సుమారు 11 క్వింటాళ్ల కూరగాయలను అమ్మవారి శాకంభరీ అలంకరణ కోసం సమర్పించారు. బుధవారం (జూలై 29) తెల్లవారుజామున 3 గంటల నుంచి అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకంభరీ అలంకారం ప్రారంభమవుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ అలంకరణ ఉదయం 9 గంటల వరకు కొనసాగనున్నందున ఆ సమయంలో భక్తులకు దర్శనం ఉండదన్నారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు కొనసాగుతుందని వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనం, విశిష్ట దర్శనం, అతిశీఘ్ర దర్శనం, ధర్మదర్శనం క్యూలైన్లను యథావిధిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

## శాంతినగర్‌కు సర్వీస్ రోడ్డు, యూ-టర్న్ ఏర్పాటు చేయాలి

**●ఎన్ హెచ్-563పై గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి ధర్నా -- అధికారుల హామీతో విరమణ**

**ఎల్కతుర్తి, జూలై 28(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని శాంతినగర్ గ్రామానికి జాతీయ రహదారి (ఎన్ హెచ్-563) నుంచి గ్రామంలోకి ప్రవేశించేందుకు, అలాగే హుజురాబాద్ వైపు వెళ్లేందుకు సరైన సర్వీస్ రోడ్డు, యూ-టర్న్ సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి సమీపంలో ప్రైవేట్ పాఠశాల, విద్యుత్ సబ్‌స్టేషన్, రైస్‌మిల్, విస్తారమైన వ్యవసాయ భూములు ఉండటంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గ్రామానికి సర్వీస్ రోడ్డు, యూ-టర్న్ లేకపోవడంతో ప్రజలు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములకు వెళ్లాలంటే చిన్న పాపయ్యపల్లి అండర్‌బ్రిడ్జి వరకు వెళ్లి తిరిగి శాంతినగర్ చేరుకోవాల్సి వస్తోందని, హుజురాబాద్‌కు వెళ్లాలంటే వల్భాపూర్ వరకు వెళ్లి అక్కడ యూ-టర్న్ తీసుకుని తిరిగి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో సమయం, ఇంధనం, ప్రయాణ వ్యయం అనవసరంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ గ్రామ సూచిక బోర్డు, బస్‌స్టాప్ ఏర్పాటు చేయకపోవడం స్థానికులను నిరాశకు గురిచేస్తోందన్నారు. గ్రామానికి తక్షణమే సర్వీస్ రోడ్డు నిర్మించి, సురక్షితమైన యూ-టర్న్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని, జాతీయ రహదారుల అధికారులను కోరారు. ఈ సమస్య పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జాతీయ రహదారుల అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన రాకపోవడంతో నిరసనకు దిగాల్సి వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. ధర్నా సమాచారం అందుకున్న ఎల్కతుర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులతో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు. శాంతినగర్ ప్రజలు కోరుతున్న కనీస రవాణా సౌకర్యాలను అధికారులు తక్షణమే కల్పించి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాసాని వేళంగిమేరి రాయపురెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, సందీప్ రెడ్డి, పెద్దారెడ్డి ప్రదీప్ రెడ్డి, ఇన్నారెడ్డి, పెంటారెడ్డి స్వప్న, సింగిరెడ్డి జ్యోతి, సెంట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యం, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం 100వ ఎపిసోడ్ విజయవంతం -- ఎల్కతుర్తి రైతు వేదికలో ఘనంగా నిర్వహణ

**●జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ రైతులకు కీలక సూచనలు**

**ఎల్కతుర్తి, జూలై 28(జనసముద్రం)**







హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుంటారు. రైతులు తమ సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోంది.

100 ఎపిసోడ్లు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమానికి నిరంతరం హాజరవుతూ శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తున్న హనుమకొండ జిల్లా నుంచి ముగ్గురు ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. వీరిలో ఎల్కతుర్తి మండలానికి చెందిన కొమ్మిడి రాజిరెడ్డి, హసన్‌పర్తి మండలానికి చెందిన వన్నెపు బుచ్చిరెడ్డి, దామెర మండలానికి చెందిన మంద ఎల్లయ్య ఉన్నారు. అలాగే జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులను కూడా సత్కరించారు. ఎల్కతుర్తి క్లస్టర్ ఏఈఓ మోడెం పున్నంచందర్, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ క్లస్టర్ ఏఈఓ గాజుల ప్రవళికలను జిల్లా కలెక్టర్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని, తద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. కేశవపూర్ గ్రామానికి చెందిన రైతు ఎడవెల్లి రవీందర్ రెడ్డి తనకు ఉన్న ఎనిమిది ఎకరాల భూమిలో పూర్తిస్థాయిలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండటాన్ని ప్రశంసిస్తూ ఆయనను కూడా కార్యక్రమంలో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ చంద్ర, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, టీఆర్‌వీకే శాస్త్రవేత్త నర్సయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు డి. ఆది రెడ్డి, ఆయిల్ ఫెడ్ డీఎం ఎస్. శంకర్, విశాల సహకార సంఘం చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, దామెర సర్పంచ్ మంకని పద్మ, ఇందిరానగర్ సర్పంచ్ అంబాల రాజు, బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, తహసీల్దార్ ప్రసాదరావు, మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్‌కుమార్, సాంకేతిక వ్యవసాయ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్‌ఏల అవగాహన సదస్సు



**●100 శాతం ఎస్ఆర్ఐ నమోదు పూర్తి చేసిన బీఎల్ఏలకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా బహుమతులు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 28**

పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో బీఎల్ఏల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు పార్టీ అబ్జర్వర్ సమీర్ కౌశల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్ఆర్ఐ నమోదు కార్యక్రమంలో 100 శాతం నమోదు పూర్తి చేసిన బీఎల్ఏలకు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా బహుమతులు అందజేసి, శాలువాలతో సన్మానించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను, నాయకుడిని తాను కాపాడుకుంటానని, కష్టపడి పనిచేసే వారికి మంచి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు వెనుకబడిన బీఎల్ఏలు సైతం ఇకపై ముందుండి పనిచేయాలని సూచించారు.

అబ్జర్వర్ సమీర్ కౌశల్ మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాలకు భిన్నంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి బీఎల్ఏను ప్రోత్సహిస్తూ, అందరినీ సమానంగా చూడాలనే ఆలోచనతో మైనంపల్లి హనుమంతరావు పనిచేస్తున్నారని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఇస్తామని చెప్పడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, మల్కాజిగిరి ఇంచార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, బీ-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అంబారపు శ్రీనివాసులు కు మాతృవియోగం

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ జూలై:28**

రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మండలంలోని బొమ్మ వరం గ్రామపంచాయతీ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేస్తున్న అంబారపు శ్రీనివాసులకు మాతృవియోగం వివరాలలోకి వెళితే ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు నివాసులు పెద్దలు అంబారపు రామ సుబ్బమ్మ 28. 07.2026, ఉదయం 9 గంటలకు స్వగృహములో తుది శ్వాస విడిచింది సమాచారం అందుకున్న పలువురు ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారవేత్తలు పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా వందల సంఖ్యలో అంబారపు రామసుబ్బమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అంబారపు శ్రీనివాసులు, వాణి దంపతులకు వారి పిల్లలకు మనోధైర్యాన్ని తెలిపిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు గమనిక 29.07.2026 ఉదయం 8 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని వారి సమీప బంధువులు చిట్వేలు మండలం రాజగుంట గ్రామపంచాయతీ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అంబారపు సుధాకర్, అంబారపు రాము, అంబారపు రమణ, అంబారపు గంగయ్య, మొదలగు వారు తెలిపారు

# పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి:-జెడి డాక్టర్ రమేష్.

**జనసముద్రం న్యూస్ జూలై 28: డిండి :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో డిండి మండలంలోని గోనకోలు గ్రామంలో మంగళవారం రైతు సదస్సు ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో వర్షపాతం అతి తక్కువగా ఉండడంతో రైతులు పాడి పరిశ్రమపై దృష్టి కేంద్రీకరించి పాడి గేదెలను, ఆవులను విరివిగా పెంచుకొని తద్వారా పాల ఉత్పత్తిని పెంచుకొని,ఆర్థిక లాభాలు గడించాలని ఆయన సూచించారు.పాడి పశు వులకు తగిన మేతను అందించాలని,ఆడ దూడల పెంపకానికి కృషి చేయాలని పాడి రైతులకు పిలుపునిచ్చారు.పాడి రైతులకు గడ్డి విత్తనాలు,దాన తదితర వాటిని ప్రభుత్వం 75% సబ్సిడీ ద్వారా రైతులకు అందజేస్తుందని డాక్టర్ రమేష్ తెలిపారు.అగ్రికల్చర్ డౌన్ ఫాల్ దృష్ట్యా ,పాడి పరిశ్రమలను ప్రత్యామ్నాయంగా ఎంచు కోవాలని ,తద్వారా పాడి రైతులు తమ జీవన విధానాన్ని మార్చుకొని సమాజానికి నాణ్యమైన పాలను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వంగాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు ఎల్ ని నో పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్న దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయంగా పాడి పశువులపై శ్రద్ధ వహించి పాల



ఉత్పత్తిని పెంచి తద్వారా లాభం పొందాలని సూచించారు.వెనుకబడ్డ దేవరకొండ నియోజకవర్గం లో పాడి పరిశ్రమను అభివృద్ధి పరుచుటకు తన వంతు కృషి చేస్తూ స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ దృష్టికి పాడి పరిశ్రమపై తగిన అభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తానని ఈ సందర్భంగా రైతులకు గుర్తు చేశారు.జెర్సీ ఆవులను పెంపకం చేసి పాల ఉత్పత్తిని చేసి పాల కేంద్రాలను విడివిగా ఏర్పాటు చేసుకోవడానికి పాడి రైతులు తగిన సంఖ్యలో జెర్సీ ఆవులను గేదెలను పెంచుకోవాలని రైతులకు సలహాలు, సూచనలు చేశారు.నాణ్యమైన పశు గ్రాసాలను వాడుకొని, తగిన దానాలు వినియోగించి కొని పాల ఉత్పత్తులను పెంచే బాధ్యత పాడి రైతులు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ ధనలక్ష్మి,డాక్టర్ నాగయ్య, రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.గోనకొల్లు గ్రామంలో 100 గేదెలతో ఏర్పాటు చేసిన లోకసాని



వెంకటరెడ్డి తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు. రైతులకు తగిన సూచనలు సలహాలను అందించారు.ఈ కార్యక్రమానికి గోనకోల్ సర్పంచ్ కోసిరెడ్డి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులైన డిండి సర్పంచ్ నల్లగంతుల రవి,తేజు నాయక్ ,విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్ ,రాములు ,పాడి రైతులు గుర్రం రాములు, దుబ్బా రాకేష్ రెడ్డి,కామేపల్లి నిరంజన్,చంద్యా నాయక్,శివ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి ,జైపాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,లక్ష్మయ్య, లతో పాటు 50 మంది పాడి రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పశుగ్రాసానికి సంబంధించిన గడ్డి విత్తనాలు ప్రోటీన్స్ బ్యాగులను రైతులకు పశుసంవర్ధక శాఖ వారిచే ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం లోని గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు నిర్వాహకులు లోకసాని వెంకట్ రెడ్డి,జైపాల్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

# గంగారం రైతు ఉత్పత్తిదారుల సొసైటీని సందర్శించిన నాబార్డ్ డి డి సాయి రాం

**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం జూలై 28**

మంగళవారం గంగారం మండల కేంద్రంలో గంగారం రైతు ఉత్పత్తిదారుల సంఘం సొసైటి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాబార్డ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా డెవలప్మెంట్ అధికారి సాయి రాం మంగళవారం సందర్శించారు. ఎఫ్ పి ఓ చైర్మన్ బూర్క యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేయగా డి డి మాట్లాడుతూ మారుమూల గంగారం మండలంలోని రైతులు ఎఫ్పిఓ



ఏర్పాటు చేసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. రైతులంతా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయం చేయాలని అన్నారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని అందరూ రైతులు గమనించాలని ఈ వాతావరణ పరిస్థితులకు అనువైన పంటలు వేయాలని అన్నారు.రైతులు అందరూ ఏకతాటిపై ఉండి ఈ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని మీకు నాబార్డ్ సంస్థ నుండి అందించే అనేక రకాల సదుపాయాలు కల్పించి ఆర్థిక సహాయం కూడా చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి స్వచంధ సంస్థ సీఈఓ వెంకన్న గంగారం ఎస్పీఓ సీఈఓ బుర్క సుమేద డైరెక్టర్లు బచ్చల వెంకన్న పులుసం లింగస్వామి దుర్గం ప్రభాకర్ ముడిగ విజయ్ కుమార్ స్వరూప రామయ్య చందు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరేవులలో మంచి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం

**●ముమ్మిడి బాబు రెడ్డి కావలి ఆంజనేయులు**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామంలో 29వ వార్డు సంబంధించిన నెహ్రూ నగర్ నందు మంగళవారం ఉదయం టిడిపి నాయకులు ముమ్మిడి బాబుల్ రెడ్డి కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ కరపత్రాలను ప్రజలకు చూపిస్తూ కూటం ప్రభుత్వం సాధించిన విజయాలను సాధించాల్సిన లక్ష్యాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కరపత్రాలను పంచారు టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మరియు లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల



మదన్మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం ఏర్పడి ఈ రెండు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఇచ్చిన హామీలను 70% దాదాపుగా నెరవేర్చారు అని తల్లికి వందనం, శ్రీ శక్తి పథకం అమలవుతున్నాయని అలాగే అభివృద్ధి రాయచోటి నియోజకవర్గం లో లక్కిరెడ్డిపల్లి మండలం చుట్టుపక్కల గ్రామాలలో ప్రతి పల్లెకు సిమెంట్ రోడ్లు తారు రోడ్లు వేయడం జరిగిందని మంచి ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని వాళ్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాస్కర్ రాజు,కట్టమీద ఆంజనేయులు సుంకర వెంకటరమణ, గంట వెంకటకృష్ణ, జానకి శివయ్య, కావాలి రామకృష్ణ, కావలి వెంకటరమణ, కట్టమీద రాజా, వట్టికాళ్ల వెంకటరమణ, సోమల సూరి, ఆవుల ఆంజనేయులు, జానకిడు బాలు, జానకిడు చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 28, 2026:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఏకరూప దుస్తులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కుట్టు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు



కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి ఏకరూప దుస్తుల తయారీ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి విద్యార్థి కొలతలను సరిగ్గా తీసుకుని, వారి కొలతలకు అనుగుణంగా దుస్తులు కుట్టాలని, పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సుభాష్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పోలవరం డీఎస్పీగా కె. జై కృష్ణ బాధ్యతల స్వీకరణ

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 28,**

ఏలూరు జిల్లా పోలవరం డీఎస్పీగా కె. జయకృష్ణ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు, ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయనకు పోలవరం సబ్‌డివిజన్‌లో తొలి పోస్టింగ్ లభించింది. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా డీఎస్పీ కె. జయకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పోలీసు వ్యవస్థను రూపొందించేందుకు కృషి



చేస్తానన్నారు. నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తామని తెలిపారు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, పోలవరం సబ్‌డివిజన్‌లో ఆయన సేవలు ఆదర్శప్రాయంగా ఉండాలని ఆకాంక్షించారు.

## గురు బ్రహ్మ గురుర్ విష్ణు, గురుదేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః.

**ఇదీమన భారతీయ సనాతన గురు పరంపర సాంప్రదాయం.**

**జన సముద్రం న్యూస్ జూలై 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ఆషాడ పౌర్ణమి వ్యాస పౌర్ణమి గురు పౌర్ణమి అని కూడా వ్యవహరించడం జరుగుతుంది. మన గురు పరంపరలో దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, వ్యాసభగవానుడు, కలియుగంలో జగద్గురు ఆదిశంకరాచార్య స్వామివారు జగద్గురువులుగా పూజలందుకున్నార ని,వీరి శుభాశీస్సులతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో,పుత్ర పౌత్రాభివృద్ధిగా జీవనం సాగించారని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం



అధ్యక్షులు రామా వఝల రవికుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా గీతా మృతం బోధించిన శ్రీకృష్ణ పరమాత్మ జగత్ గురువుగా నేటికీ పూజించ బడుతూ కృష్ణం వందే జగద్గురుం అని శ్రీ కృష్ణ పరమాత్మభక్తులచే ఆరాధించబడుతున్నారని, గీతా చార్యుని శుభాశీస్సులతో భారతదేశం అభివృద్ధి వైపు పరుగులు తీయాలని శ్రీకృష్ణ భగవానుని ప్రార్థిస్తూ ప్రజలకుగురు(వ్యాస) పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు.

# ఈ పవర్ ఎనర్జీ (ఇండియా)పివిటి. ఎల్టిడి కంపెనీ వల్ల రైతుల కష్టాలు..





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డి :**

కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న ఈ పవర్ ఎనర్జీ కంపెనీ వల్ల చుట్టు పక్కల ఉన్న పంట పొలలకు అనేక నష్టం వస్తుంది అని రైతులు చెబుతున్నారు.పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థలా వల్ల భూమి లో నాటిన వారినారుమడి చనిపోవడం, మరియు బోర్వెల్ నుండి వచ్చే నీటి రంగు మరియు రుచి మారడం వంటి సమస్యల వల్ల రైతులు నష్టపోతున్నాము అని చెబుతున్నారు.కంపెనీ యాజమాన్యంతో రైతులు ఎంత మొరపెట్టుకున్న వినడం లేదు అని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.దయచేసి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం-

**●7వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

మాజీ కేంద్రమంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి7వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం తో కలిసి ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో విలువలకు కట్టుబడి ప్రజాసేవ చేసిన అరుదైన నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఆయనకున్న ప్రత్యేక గుర్తింపు, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు ధనుంజయ, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్



ఖాదర్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నాయకులు అప్పం శ్రీను, కొండల్ రెడ్డి, నిట్ట నారాయణ, వెంకట్ రెడ్డి, విజయ్ నాయక్, కాలే మల్లయ్య, గోల్డ్ రామ్, సేవాదళ్ దశరథం, గాజుల శ్రీను, పర్వతాలు, పూసల వెంకటయ్య, అండేకర్ రాజు, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, కండె సాయి, అబ్దుల్ కరీం, కొప్పు రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, శ్రీధర్ నాయక్, శ్రీను నాయక్, కొప్పు శ్రీశైలం, జగన్, సుక్క వెంకటయ్య, ఉపసర్పంచ్ నాయక్, శ్రీను, కుమార్ గౌడ్, పర్వతాలు, నాజర్, గౌస్, రఫీ, శంకర్ నాయక్, అబ్దుల్ రహీం, రాంబాబు, నరేందర్, కోట రామక్రిష్ణ, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి,





**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 28, 2026:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం మందమర్రి మండలంలోని అందుగులపేటలో గల వాసవి పీబీఆర్ఎం రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి పీబీఆర్ఎం రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) అంశంపై సమీక్షించారు. మిల్లర్లతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి సకాలంలో అప్పగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి నివాళులర్పించిన ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా



**రంగారెడ్డి జిల్లా న్యూస్( జూలై 28)జనసముద్రం**

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ గుప్తా మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయాలకు ఆదర్శప్రాయ నాయకుడని కొనియాడారు. ప్రజా సేవకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

జైపాల్ రెడ్డి మాడ్గుల ప్రాంతాన్ని తన జన్మభూమిగా భావించడమే కాకుండా, అన్మాస్‌పల్లి గ్రామానికి అల్లుడిగా ఆ ప్రాంత ప్రజలతో ప్రత్యేక అనుబంధం కలిగి ఉన్నారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని శ్రీకాంత్ గుప్తా పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జగిత్యాలలో స్కూల్ బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు -- డ్రైవర్‌పై కేసు నమోదు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా: జూలై 26**

ఈరోజు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదుదారుడు చక్రాల సుదర్శన్, తండ్రి: గంగారం, నివాసం: తిప్పన్నపేట గ్రామం, జగిత్యాల అర్బన్ మండలం, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడినది.

ఫిర్యాదు ప్రకారం, తాను విధులు నిర్వహిస్తున్న తక్షశిల హై స్కూల్కు చెందిన స్కూల్ బస్సులో విద్యార్థులను తీసుకొని జగిత్యాల పట్టణంలోని పికప్ పాయింట్ ఎదురు గల రోడ్డు మీద నుండి కృష్ణనగర్‌లోని పాఠశాలకు వెళ్తుండగా, అదే సమయంలో పాత బస్టాండ్ నుండి న్యూ బస్టాండ్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నెం. యా 21 ౨ 2888ను నడుపుతున్న డ్రైవర్ నిర్లక్ష్యంగా మరియు




అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి స్కూల్ బస్సును ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో స్కూల్ బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్టీసీ బస్సు డ్రైవర్ మారంపల్లి నరేష్, తండ్రి: జనార్ధన్, నివాసం: రాయికల్, జగిత్యాల జిల్లా అను వ్యక్తిపై జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు జగిత్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా వాహనదారులు, ముఖ్యంగా ప్రయాణికులు మరియు విద్యార్థులను తరలించే వాహనాల సమీపంలో అత్యంత అప్రమత్తంగా, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

## యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ?2 లక్షల ఆర్థిక సాయం అందజేత

**జనసముద్రం న్యూస్ పుల్లలచెరువు జూలై 29**

అకాల మరణం చెందిన ఉపాధ్యాయులు దివంగత వెంకట ప్రభుజి గారి కుటుంబానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఫ్) కుటుంబ సంక్షేమ నిధి నుండి రూ. 2,00,000(రెండులక్షల రూపాయల) ఆర్థిక సాయాన్ని యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా మరియు మండల నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ...ఉపాధ్యాయులుగా వెంకట ప్రభుజి గారు అందించిన సేవలు మరువలేనివని, వారి అకాల మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కష్టకాలంలో వారి కుటుంబాలకు ఆర్థిక



భరోసా కల్పించడంలో యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. యూటీఎఫ్ సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయులు అకాల మరణం చెందితే, వారి కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతోనే ఈ 'కుటుంబ సంక్షేమ నిధి'ని నిరంతరం నిర్వహిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి సంఘం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు గారితో పాటు రాష్ట్ర కార్యదర్శి పి.రవికుమార్, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఖ. నాగభూషణం, సురేష్ బాబు, ఐ.ఎ. నాయక్, త్రిపురాంతకం ఖుఫ్ అధ్యక్షులు దీ.ఎ. నరసింహారావు, పుల్లలచెరువు ఖుఫ్ అధ్యక్షులు ఖ. ఉదయ్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి జీ. కాటమరాజు, సహ అధ్యక్షులు =. మోహన్ బాబు, కుటుంబ సంక్షేమ ప్రతినిధి అల్లూరి శ్రీను, మహిళా సహాధ్యక్షురాలు రమాదేవి , మండల మహిళా కార్యదర్శి రుతు మేడం ఆడిటర్గా. గణేష్, జూూ కన్వీనర్ ఐ. రూపూల్ నాయక్, పత్రికా సంపాదకులు ప్రేమ్ కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పేరును అనధికారికంగా ఉపయోగించవద్దు

**●మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ**

**ఎల్కతుర్తి, జూలై 28(జనసముద్రం)**

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) పేరును వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎవరూ దుర్వినియోగం చేయవద్దని ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ అనేది పదవులు లేదా వ్యక్తిగత లబ్ధి కోసం పనిచేసే సంస్థ కాదని, మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజా ఉద్యమ సంస్థ అని పేర్కొన్నారు. కేవలం నల్ల కండువా ధరించినంత మాత్రాన లేదా తమను తాము ఎమ్మార్పీఎస్ నాయకులుగా ప్రకటించుకున్నంత మాత్రాన ఎవరూ సంస్థ ప్రతినిధులు




కాలేరని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమం, ఉద్యమం, ప్రకటన లేదా కార్యాచరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకే జరుగుతుందని తెలిపారు. అధికారికంగా నియమితులైన నాయకులు, బాధ్యుల ద్వారానే సంస్థ నిర్ణయాలు అమలులోకి వస్తాయని వివరించారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ పేరును వినియోగించడం ఉద్యమానికి, సంస్థకు నష్టం కలిగించే చర్య అని అడ్డూరి అనిల్ మాదిగ అన్నారు. అలాంటి వారిని ఉద్యమ కార్యకర్తలు, మాదిగ సమాజ సభ్యులు గుర్తించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధికారిక నాయకత్వం ఇచ్చే పిలుపు మేరకే కార్యక్రమాల్లో పాల్గొనాలని, సంస్థ విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ఆయన కోరారు. క్రమశిక్షణతో ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యమని అడ్డూరి అనిల్ మాదిగ పేర్కొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాబ్ క్యాలెండర్లను ప్రకటించాలి:-ఎనమల్ల నవీన్

**-ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

**జనసముద్రం న్యూస్ జూలై 28: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో (ఏఐవైఎఫ్)అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ విచ్చేసి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ యువతను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇస్తామని హామీలు ఇచ్చి ఇప్పటికి నోటిఫికేషన్లు ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని విమర్శించారు. జాబ్ క్యాలెండర్లను



ప్రకటించాలి,వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని లేని పక్షంలో నిరుద్యోగులు, యువతతో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. యువత ఉద్యమాలతో అవినీతిని అంతం చేసి విజయాలను సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా ఎండీ బాబర్,కార్యదర్శి ఎండీ ఆదిల్,ఉపాధ్యక్షులు భూషరాజు రమేష్,సహాయ




కార్యదర్శి కడారి వెంకటేష్,కోశాధికారి మీనుగా నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,సైదులు,మహేష్,శ్రీను,మల్లేష్,నాగరాజు,మహేష్,జ ంగయ్య,మహేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి-టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 28:**

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతాయని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు అన్నారుగంగా పేరురు పంచాయతీలోని బూత్ నెంబర్ 64 లో మంగళవారం పర్యటిస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా స్థానిక సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, మండల క్లస్టర్ ఈశ్వరయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉద్దండం వెంకటసుబ్బయ్య, బూత్ ఇంచార్జ్ రమేష్ ఆధ్వర్యంలో . బొబ్బిలిరాముడు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం



పాలన సాగిస్తోందని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపాను.. అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తి కావొస్తున్నాయని తెలిపాను.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు అందజేయాలన్నదే సీఎంచంద్రబాబు లక్ష్మమని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, తల్లికి వందనం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా ..ఇలా ఎన్నో పథకాలను కేవలం రెండేళ్ల కాలంలోనే అమలు చేశామని తెలిపాను..

త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ,చేనేతలకు ఉచిత విద్యుత్ ఇప్పటికే అందిస్తున్నామని, వచ్చే నెల ఏడో తేదీ నుంచి నేతన్న సేవలో పథకం పేరుతో ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపాను. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, మండల క్లస్టర్ ఈశ్వరయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉద్దండం వెంకటసుబ్బయ్య బూత్ కమిటీ కన్వీనర్ రాజనాల రమేష్ ఉద్దండం దీపు ,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కించపరిచేలా మెటీరియల్: ఎపియుఎస్ ఆరోపణ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 28/ జనసముద్రం న్యూస్ :**

యుటిఎఫ్ రూపొందించిన ఏపీ టెట్ 1ఎ తెలుగు మెటీరియల్‌లో హిందూ ధర్మం, సంస్కృతిని కించపరిచేలా వివాదాస్పద అంశాలను ఉద్దేశపూర్వకంగా చొప్పించారని ఏపీయుఎస్ సీతానగరం మండల శాఖ తీవ్రంగా ఆరోపించింది. సీత, ద్రౌపది, దమయంతి, సావిత్రి వంటి శీలవతులను అవమానిస్తూ, శూర్పణఖ వంటి పాత్రలను కీర్తించడం హిందూ సమాజాన్ని తీవ్ర మనోవేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. వివాదాస్పద ప్రతులను వెంటనే ఉపసంహరించుకుని, యుటిఎఫ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏపీయుఎస్ డిమాండ్ చేసింది. అలాగే యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన



కార్యదర్శులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ స్వామి నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ మండల అధ్యక్షుడు కె. ఫణి బాబు, ప్రధాన కార్యదర్శి కే ఎన్ బి. లక్ష్మి, గౌరవాధ్యక్షుడు ఏ. రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. సుధాకర్, ప్రతినిధులు ఎం. చిట్టిబాబు, మోహనరావు, మరియు కార్యదర్శి ఎం.వి. రాఘవులు పాల్గొన్నారు.

## మోరపల్లిలో జడ్పీ స్కూల్లో భాలసభ అభివృద్ధి ప్రణాళికల సమావేశం





**జన సముద్రం న్యూస్**

జగిత్యాల, జూలై 28 జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి సంబందించిన ప్రణాళికల అంశాలు గురించి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో బాలసభ కార్యక్రమంలో వివరించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అగునూరి గంగారాజం ప్రభన్న సుగుణ కార్యదర్శి హుమేరా పాలకవర్గం కుర్మ తిరుపతి బొల్లె అనిల్ బొమ్మకంటి గంగాధర్ కొత్తకొండ లింగన్న సంకోజి శేఖర్ అంగన్వాడి సూపర్వైజర్ లావణ్య ఏఎన్ఎం శిరీష ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చాంపియన్‌షిప్ క్రీడలకు ఘన శ్రీకారం
## విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలి
## స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి





**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 28,**

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం బరింకలపాడు ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో మంగళవారం అమరావతి చాంపియన్‌షిప్ క్రీడలను షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ యువతకు అమరావతి చాంపియన్‌షిప్ సువర్ణావకాశమని, ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు దోహదపడతాయని అన్నారు. గిరిజన ప్రాంతాల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఐజల్, ఎంఈవోలు బుచ్చయ్య, శ్రీనివాస్, జనసేన నాయకులు బందారు అనిల్, దుర్గాప్రసాద్, సంకుల రామకృష్ణ, గుడెల్లి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలోని యువకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ప్రభుత్వ నిషేధిత గంజాయి సేవిస్తూ కొనుగోలు చేసి జగిత్యాల పట్టణంలో విక్రయిస్తుండగా పట్టుకున్న టౌన్ పోలీసులు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:26**

జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ శ్రీ పురుషోత్తం రెడ్డి గారి పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జగిత్యాల పట్టణ పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఈరోజు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత గంజాయిని విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం అందడంతో, జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ గారు తమ సిబ్బందితో కలిసి మోతె రోడ్డులోని స్మశానవాటిక ఎదురుగా తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఇద్దరు పంచుల సమక్షంలో విచారించగా, వారు తమ పేర్లు:

1. జవ్వాజి తేజ, తండ్రి: మోహన్, వయస్సు 20 సంవత్సరాలు, నివాసం: లింగంపేట గ్రామం, జగిత్యాల.
2. గజ్జల అజయ్, తండ్రి: రాజు, వయస్సు 26 సంవత్సరాలు, నివాసం: హౌసింగ్ బోర్డు కాలనీ, జగిత్యాల.
3. ఆలకుంట్ల గణేష్, తండ్రి: రాములు, వయస్సు 20 సంవత్సరాలు, నివాసం: లక్ష్మీపూర్ గ్రామం, జగిత్యాల జిల్లా.




4. ఎల్ల మనోజ్, తండ్రి: లక్ష్మణ్, వయస్సు 17 సంవత్సరాలు, నివాసం: తులసి నగర్, జగిత్యాల.

అని వెల్లడించారు.

వారిని పంచుల సమక్షంలో తనిఖీ చేయగా, వారి వద్ద మొత్తం 120 గ్రాముల ప్రభుత్వ నిషేధిత గంజాయి లభ్యమైంది. వెంటనే గంజాయిని స్వాధీనం (సీజ్) చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేయనైనది అని జగిత్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ గారు తెలిపారు.

అలాగే గంజాయి విక్రయాలు, మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే జగిత్యాల పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చెట్టును ఢీకొట్టిన ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు -- 8 మందికి గాయాలు, 6 మంది పరిస్థితి విషమం

**జనసముద్రం న్యూస్, మెట్‌పల్లి, జూలై 28:**

మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఓ ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కనున్న చెట్టును ఢీకొట్టింది. నిజాంబాద్ నుండి వరంగల్‌కు వెళ్తున్న ఈ బస్సులో ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 12 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో 8 మంది గాయపడగా, 6 మందికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన వారి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# తెలంగాణ పెండింగ్ ప్రాజెక్ట్ ల పై కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన కేటీఆర్

- ●కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు,
- ●మనోహరాబాద్--సిరిసిల్ల--కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు వేగవంతం, టియర్-2 ఐటీ నగరాలకు కేంద్ర సహకారం కోరిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం



**హైదరాబాద్ జూలై 28**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ సీనియర్ నేత జాన్సన్ నాయక్ తదితరులు కేంద్ర రైల్వే, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రం అందజేశారు.
అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్... తమకు రాజకీయాల కంటే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని, అందుకే రాష్ట్ర ప్రజల తరఫున రైల్వే, ఐటీ రంగాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.
కాజీపేటను కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానంగా విజ్ఞప్తి చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వే పునర్విభజన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. ప్రతిపాదిత కాజీపేట డివిజన్‌లో కాజీపేట--బల్లార్షా, పెద్దపల్లి--నిజామాబాద్, కాజీపేట--ఎర్రుపాలెం, డోర్నకల్--మణుగూరు, మోతమర్రి--విష్ణుపురం, కాజీపేట--వంగపల్లి రైల్వే సెక్షన్లను చేర్చాలని సూచించినట్లు చెప్పారు. ఈ డివిజన్ పరిధి సుమారు 2,000 ట్రాక్ కిలోమీటర్ల వరకు ఉంటుందని వివరించారు.
రైల్వే ఉద్యోగులు కూడా కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కేవలం 900 కిలోమీటర్లతో గుంటూరు డివిజన్, సుమారు 2,200 కిలోమీటర్లతో విజయవాడ, గుంతకల్ డివిజన్లు కొనసాగుతున్న నేపథ్యంలో కాజీపేట కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేయడం పరిపాలనా పరంగా, అభివృద్ధి పరంగా ఎంతో ప్రయోజనకరమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.
మనోహరాబాద్--సిద్ధిపేట--సిరిసిల్ల--వేములవాడ--కొత్తపల్లి రైల్వే లైన్‌ను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి
సిరిసిల్ల నియోజకవర్గానికి అత్యంత కీలకమైన 151 కిలోమీటర్ల మనోహరాబాద్--సిద్ధిపేట--సిరిసిల్ల--వేములవాడ--కొత్తపల్లి న్యూ బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తి చేయాలని కోరినట్లు కేటీఆర్ తెలిపారు.
కేసీఆర్ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కిందన్నారు.
ఉచిత భూసేకరణ, రైట్ ఆఫ్ వే కల్పించడం, నిర్మాణ వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ప్రత్యేక ఒప్పందం చేసుకోవడం వంటి చర్యలతో బీఆర్ఎస్ ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందన్నారు. దాని ఫలితంగా మనోహరాబాద్ నుంచి సిద్ధిపేట వరకు 76 కిలోమీటర్ల రైల్వే లైన్ పూర్తై, 2023 అక్టోబర్ 3న ప్రారంభమైందని తెలిపారు.
అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్ధిపేట--సిరిసిల్ల--వేములవాడ--కొత్తపల్లి మధ్య మిగిలిన 75 కిలోమీటర్ల పనులు పూర్తిగా మందగించాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వర్తించకపోవడమే ఇందుకు కారణమన్నారు.
తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాల్సిన సుమారు రూ.416 కోట్లతో పాటు మరో రూ.511 కోట్ల నిధులు విడుదల చేయకపోవడం, ఇంకా 96 హెక్టార్ల భూసేకరణ పూర్తి చేయకపోవడం వల్లే పనులు నిలిచిపోయాయని, ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో రాజ్యసభకు అధికారికంగా తెలిపిందని కేటీఆర్ అన్నారు.
ప్రాజెక్టు ఆలస్యం కారణంగా మొదట రూ.1,160 కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ప్రస్తుతం రూ.2,780 కోట్లకు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.
సిరిసిల్ల టెక్స్‌టైల్ పరిశ్రమకు, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఈ రైల్వే లైన్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్న నేపథ్యంలో ఈ రైల్వే లైన్ పూర్తయితే తెలంగాణకు భారీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.
పలు కీలక రైల్వే ప్రతిపాదనలు
సిరిసిల్ల, వేములవాడ రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్' పథకంలో చేర్చి ఆధునికీకరించాలని, మిడ్ మానేరు రిజర్వాయర్‌పై రైల్వే కమ్ రోడ్ బ్రిడ్జికి ఆమోదం తెలపాలని, కొత్తపల్లి--మనోహరాబాద్ రైల్వే లైన్ మొత్తాన్ని విద్యుదీకరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.
అదేవిధంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక హై-లెవల్ కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టును నిరంతరం సమీక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి కేంద్రం ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ప్రకటించిన 'పీఎం గతి శక్తి' లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు.
టియర్-2 ఐటీ నగరాల పునరుద్ధరణకు కేంద్ర సహకారం కోరాం
రైల్వే అంశాలతో పాటు తెలంగాణ టియర్-2 ఐటీ నగరాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు కేటీఆర్ తెలిపారు.
2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కు పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా పనిచేసిందని గుర్తు చేశారు. గ్రామీణ, పట్టణ యువతకు స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలు కల్పించడం, హైదరాబాద్‌పై ఒత్తిడిని తగ్గించడం లక్ష్యంగా 2020లో రూరల్ టెక్నాలజీ సెంటర్స్ పాలసీ, +=×ణ పాలసీలను తీసుకొచ్చి దాదాపు 50 వేల సాంకేతిక ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.
వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, సిద్ధిపేట, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో ఆధునిక ఐటీ టవర్లు ఏర్పాటు చేశామని, సైయెంట్, టెక్ మహీంద్రా వంటి ప్రముఖ సంస్థలు వరంగల్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం తెలంగాణ టియర్-2 ఐటీ మోడల్ విజయానికి నిదర్శనమని చెప్పారు.
అయితే గత రెండేళ్లలో జిల్లాల ఐటీ విస్తరణ మందగించడం, ఆక్యుపెన్సీ తగ్గడం, కొన్ని సంస్థలు కార్యకలాపాలను తగ్గించుకోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.
ఈ నేపథ్యంలో తెలంగాణ టియర్-2 ఐటీ ఎకోసిస్టమ్ పునరుద్ధరణకు కేంద్ర సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. వరంగల్‌లో ×అ఑ఖూా× సెంటర్ లేదా ×అ఑ఖూా× డేటా ల్యాబ్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ లేదా ఖమ్మంలో ూా×, సైబర్ సెక్యూరిటీ, సెమీకండక్టర్ డిజైన్, డీప్ టెక్ రంగాలపై దృష్టి సారించే ూ్రూ× సెంటర్ ఆఫ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.
అదనంగా మరో టియర్-2 నగరంలో ూ్రూ× కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇప్పటికే జిల్లాల్లో నిర్మించిన ఐటీ టవర్లను వినియోగిస్తూ కేంద్ర ప్రభుత్వ ూా×, డిజిటల్ ఇన్నోవేషన్ తదితర సాంకేతిక కార్యక్రమాలను తెలంగాణ జిల్లాలకు విస్తరించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు.
తెలంగాణ వద్ద ఇప్పటికే అవసరమైన మౌలిక సదుపాయాలు, విధానాలు సిద్ధంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ టియర్-2 నగరాలు మరోసారి ఉపాధి, ఆవిష్కరణల కేంద్రాలుగా ఎదగడమే కాకుండా దేశవ్యాప్తంగా సమతుల్య డిజిటల్ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## జగద్గిరిగుట్టలో పాముల కలకలం ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోవడమే కారణం పట్టించు కొని జి ఎచ్ ఏం సి





**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 29**
జగద్గిరిగుట్ట పరిధిలోని పొలాల బస్తి, రోడ్ నంబర్ 7 లో మంగళవారం పాము కలకలం సృష్టించింది. ఓ స్థానిక నివాసి ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో, అక్కడ పెద్ద ఎత్తున ఎలుకలు, పాములు సంచరిస్తున్నాయని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితు తెలిపిన వివరాల ప్రకారం... తన ఇంటికి ఆనుకుని ఉన్న ఖాళీ ప్లాట్‌లో గల చెత్తాచెదారం వల్ల నిత్యం ప్రమాదకరమైన పాములు ఇంటి పరిసరాల్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పెద్ద పాము సంచరించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఈ విషయంపై సదరు ఖాళీ స్థలం యజమానికి ఎన్నిసార్లు విన్నవించినా, చెత్తను తొలగించి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచమని వేడుకున్నా అతను పెడచెవిన పెడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. యజమాని నిర్లక్ష్యం వల్ల తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత జీహెచ్‌ఎంసీ జి ఎచ్ ఏం సి అధికారులు స్పందించి, సదరు స్థల యజమానికి నోటీసులు జారీ చేసి, ఖాళీ ప్లాట్‌లోని చెత్తను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని బస్తి వాసులు కోరుతున్నారు.

## సాయిరెడ్డిగూడలో గ్రామసభ జలసిరి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన -- అందరూ పాల్గొనాలని పిలుపు

**కందుకూర్ న్యూస్( జూలై 28)జనసముద్రం**
కందుకూరు మండలం
సాయిరెడ్డిగూడ గ్రామంలో (జూలై 29, 2026) బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి తెలిపారు. ఈ గ్రామసభకు సర్పంచ్ కొంగల అనిత అధ్యక్షత వహించనున్నారు.
రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "జలసిరి" కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత -- ప్రతి పొలానికి పంట కుంట -- ప్రతి ఊరికి ఊట కుంట" అనే నినాదంతో నీటి సంరక్షణ చర్యలను గ్రామస్థుల భాగస్వామ్యంతో అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.
ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణ చర్యలు, జలసిరి కార్యక్రమం అమలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ తప్పనిసరిగా హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి కోరారు.

## నేడు లక్కిరెడ్డిపల్లి కు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాక

యనమల మదన్
**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 28**



లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లికు
చెందిన టిడిపి కార్యకర్తల ఆహ్వానం మేరకు.. అనగా 29/07/2026 తేదీన బుధవారం ఉదయం 9:00 గంటలకు దప్పేపల్లి లోని దేవరశలమ శ్రీ ఆంజనేయస్వామి గు
డి భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విచ్చేయుచున్నారు అని లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తెలిపారు
భూమి పూజ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజలతో మమేకం కానున్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నాడు కావున ఈ కార్యక్రమానికి మండల టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరాడు

## 57వ బూత్ లో జరిగిన "ఇంటింటి ప్రచార కార్యక్రమం"




**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 28;**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2ఏళ్ళ నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి ప్రచార కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు వివరించమని పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు.. మాచర్ల పట్టణంలోని 57వ బూత్ లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 57వ బూత్ ఇన్‌ఛార్జ్ కొమెర శ్రీను, మంజుల సునీత, పచ్చిపాల అనురాధ, బత్తుల చిన్న అబ్బాయి, ధేరంగుల పెద్ద దాసరయ్య, కొమెర సాంబ, బత్తుల వెంకటేష్, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల మల్లిఖార్జున, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీ లో నీటి సమస్య ను పరిష్కరించాలని కోరుతూ..

### ఎంపీడీవో ప్రసాద్ కి గ్రీవెన్స్ అర్జీ ఇచ్చిన వడ్డే.మధుసూదనరావు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, జూలై 28;**
పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని ధర్మవరం గ్రామం లో మసీద్ ఎదురు బజార్ ఎస్సీ మాల అంబేద్కర్ కాలనీ లో నీటి సమస్య ను పరిష్కరించాలని కోరుతూ దుర్గి మండలం ఎంపీడీవో ప్రసాద్ కి దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు అర్జీ ఇవ్వడం జరిగింది.

## వార్తకు స్పందించిన దేవస్థానం అధికారులు - మైదానం శుభ్రం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**


దేవస్థానం సంస్కృత పాఠశాల మైదానంలో పెరిగిన పిచ్చిమొక్కలు, మద్యం సీసాలు.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



ద్వారకాతిరుమల దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాల మైదానంలో పిచ్చిమొక్కలు పెరిగి, మద్యం సీసాలు, చెత్త పేరుకుపోయి విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని "జన సముద్రం" 24-07-2026 సంచికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే.ఈ కథనం ప్రచురితం కాగానే దేవస్థానం అధికారులు స్పందించారు. ఇంజనీరింగ్ సెక్షన్ ఈ ఈ భాస్కర్ ఆదేశాలతో సిబ్బంది మైదానాన్ని చాలా వరకు శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించి, మద్యం సీసాలు, చెత్తను తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల ప్రాంగణంలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు.కథనం రాగానే స్పందించిన అధికారుల తీరుపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.


## దస్తావేజు లేఖర్లుకు మద్దతు తెలిపిన వైసీపీ నాయకులు

**మొగల్తూరు జులై 28 జనసముద్రం**



తమ సమస్యలు పరిష్కారం కోసం పెన్ డౌన్ చేపట్టిన దస్తావేజు లేఖర్లుకు మంగళవారం మండల వైసీపీ నాయకులు మద్దతు పలికారు. రాష్ట్ర దస్తావేజుల సంఘం పిలుపు మేరకు చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమం ఈనెల 20 నుండి కొనసాగుతుంది. తొమ్మిదవ రోజు మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఆం దోళన చేస్తున్న దస్తావేజు లేఖర్లుకు వైసీపీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దస్తావేజు లేఖర్లుకు పూర్తి మద్దతు పలుకుతామని కూటమి ప్రభుత్వం జారీ చేసిన 396 జివోను రద్దు చేస్తామని బ్రిటిష్ కాలం నుండి వస్తున్న లేఖర్ల వ్యవస్థను కొనసాగించేందుకు కృషి చేస్తామని పలువురు నాయకులు తెలిపారు. కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న లేకర్లకు వైసీపీ జెండాలతో నాయకులు తరలివచ్చి తమ సంఘీబావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లక్కు నారాయణరావు, పాలా రాంబాబు, పడవల సత్యనారాయణ, క్షత్రి శైలేంద్రసింగ్, తన్నీడి గిరి, కెపిఎన్ ముక్తేశ్వరరావు, సంకు రాము, సిహెచ్ ఆంజనేయులు, కోనాల ప్రసాద్, వాటాల చిట్టిబాబు, విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సాగుతున్న సింహాచలం గిరి ప్రదక్షిణ వర్షాన్ని సైతం లెక్క చేయని భక్తులు



**జనసముద్రం న్యూస్, సింహాచలం,విశాఖపట్నం,జూలై29,**

సింహాచలం గిరి ప్రదక్షిణ 28, 29తారీఖు లలో జరుగుతుంది,,భక్తులు 28వ తారీఖు తెల్లవారుజామునుంచే గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు,, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ మంచినీటి స్టాల్స్ మెడికల్ స్టాల్స్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు, చాలమంది దాతలు భక్తులకు టాటా గ్లూకోస్,బిస్కట్ ప్యాకెట్లు, టిఫిన్ ప్యాకెట్లు,వాటర్బాటిల్స్ వాటర్ప్యాకెట్లు,భోజనం,అరటిపళ్ళు, పులిహోర, సప్లయ్ చేసి తమ యొక్క ఉదారతను చాటుకున్నారు,, చిన్నపిల్లలు వృద్ధులు తప్పిపోకుండా పోలీసులు వారిని తొందరగా వెదికి పట్టుకోడానికి జి పి ఆర్ ఎస్ ట్యాగలను కట్టాడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు,, మొత్తం గిరి ప్రదక్షిణ సింహాచలం ఆలయం నుంచి అడవివరమ్, చినగదిలి,హనుమంతవక, వెంకోజీపాలెం,సీతమ్మధార,నరసింహనగర్,కైలాసపురం,బర్మా క్యాంప్, మాధవధారా, ఉడా లే ఔట్, బాజీ జంక్షన్,గోపాలపట్నం, ప్రహ్లాదపురం మీదుగా సింహాచలం పుణ్యక్షేత్రానికి చేరుకుంటుందని పలువురు భక్తులు చెప్పారు,,మొత్తం 32కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ జరుగుతుందని చెప్పారు,,

# అనంతపురంలో వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






**జన సముద్రం న్యూస్ అనంతపురం, జూలై 28:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) అధినేత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా అనంతపురంలో వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

అనంతరం జిల్లా వ్యాప్తంగా వచ్చిన పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యతను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.

# ఎల్కతుర్తి కేజీబీవీలో 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**ఎల్కతుర్తి, జూలై 28,(జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్కతుర్తి వైద్యాధికారి డాక్టర్ ఎం. రాజశేఖర్ పర్యవేక్షణలో మొత్తం 16 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు.వ్యాక్సిన్ ఇవ్వడానికి ముందు విద్యార్థినుల తల్లిదండ్రులను ఆహ్వానించి, హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాలు, దాని ప్రాముఖ్యతను వివరించి, వారి సమ్మతితో టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి అనితాదేవి, ఎల్కతుర్తి ఉపకేంద్రానికి చెందిన సిబ్బంది శ్రీమతి బి. సరూపరాణి, పుష్పలత, ఆశా కార్యకర్త జంపాల రాధిక పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని, అర్హత ఉన్న ప్రతి బాలిక ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# 25వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూలై 28;**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో ప్రజలకు అందించిన సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణం లోని 25వ వార్డు లో వార్డు ఇంచార్జి - దొడ్డా.చందు ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన మంచి గురించి ప్రజలకు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ భాషా పాల్గొన్నారు.

# ముత్యాలపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నసంతర్పణ



**మొగల్తూరు జూలై 28 జనసముద్రం**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో 216 జాతీయ రహదారి లో పాత వంతెన సమీపంలో గల 36 అడుగులు శ్రీ అభి ఆంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం ఆలయ నిర్వాహకులు నిప్పులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ముత్యాలపల్లి గ్రామం సమీప ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని అనంతరం అన్న ప్రసాదమును స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

# గురు పౌర్ణిమ ప్రత్యేక కథనం



**- సాయిబాబాకు శాకంభరి అలంకరణ..**
**- భక్తివైవిధ్యమా? లేక సనాతన సంప్రదాయాలకు విరుద్ధమా?**

**హనుమకొండ జిల్లా 28 (జనసముద్రం)**

శాకంభరి దేవి ఆరాధనను సాయిబాబాకు వర్తింపజేయడంపై భక్తుల్లో భిన్నాభిప్రాయాలు

గురు పౌర్ణిమ సందర్భంగా ఓ సాయి మందిరంలో సాయిబాబా విగ్రహాన్ని కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, ధాన్యాలతో శాకంభరి దేవి తరహాలో ప్రత్యేకంగా అలంకరించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అయ్యాయి. ఈ అలంకరణపై భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, సనాతన ధర్మాన్ని అనుసరించే వర్గాల్లో చర్చ మొదలైంది. శాకంభరి దేవి హిందూ పురాణాల ప్రకారం ఆదిపరాశక్తి అమ్మవారి అవతారం. ప్రపంచంలో కరువు, దుర్భిక్షం సంభవించినప్పుడు ప్రజలకు ఆహారం అందించేందుకు కూరగాయలు, పండ్లు, ఆకుకూరలను ప్రసాదించిన తల్లిగా శాకంభరిని ఆరాధిస్తారు. అందుకే అమ్మవారిని కూరగాయలు, పండ్లతో అలంకరించే సంప్రదాయం శతాబ్దాలుగా కొనసాగుతోంది.

అయితే ఇటీవల కొన్ని సాయి మందిరాల్లో కూడా ఇదే తరహా అలంకరణ చేయడం కొందరిలో సందేహాలకు దారితీసింది."ప్రతి దేవతకు ప్రత్యేక ఆరాధనా విధానం, ప్రత్యేక తత్వం ఉంటుంది. శాకంభరి అలంకరణ అమ్మవారికి సంబంధించినది. దానిని సాయిబాబాకు చేయడం ఆగమ సంప్రదాయాలకు అనుగుణమా?" అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ధార్మికవేత్తల అభిప్రాయం ప్రకారం ఆలయాల్లో జరిగే పూజలు, అలంకరణలు ఆగమశాస్త్రాలకు అనుగుణంగా ఉండాలని, శాస్త్రోక్త సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ఆలయ నిర్వాహకులపై ఉందని పేర్కొంటున్నారు.మరోవైపు సాయిబాబాను గురువుగా, దైవస్వరూపంగా భావించే భక్తులు మాత్రం "దేవుడు ఒక్కడే. భక్తి భావమే ప్రధానమైనది. ప్రకృతికి, అన్నదాతలకు కృతజ్ఞతగా ఈ అలంకరణ చేశాం" అని సమర్థిస్తున్నారు.

ఇటీవల సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై విస్తృత చర్చ కొనసాగుతోంది. ఒక వర్గం దీనిని భక్తి స్వేచ్ఛగా అభివర్ణిస్తుండగా, మరొక వర్గం "సనాతన సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి ఆచారాన్ని విచక్షణ లేకుండా అన్ని దేవతలకు వర్తింపజేయడం వల్ల అసలు ఆధ్యాత్మిక భావం దెబ్బతింటుంది" అని అభిప్రాయపడుతోంది.

గురు పౌర్ణిమ అనేది భారతీయ సంస్కృతిలో గురువుకు కృతజ్ఞతలు తెలియజేసే పవిత్రమైన రోజు. ఈ సందర్భంగా గురువులను, ఋషులను, ఆచార్యులను స్మరించడం ఆనవాయితీ. అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, శాస్త్రోక్త విధానాలు, స్థానిక ఆచారాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు.సనాతన ధర్మంలో భక్తికి ఎంత ప్రాధాన్యం ఉందో, సంప్రదాయాలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని ధార్మిక పండితులు పేర్కొంటున్నారు. భక్తి పేరుతో సంప్రదాయాలను మార్చకుండా, ప్రతి దైవానికి సంబంధించిన విశిష్టతను పరిరక్షిస్తూ ఆరాధించడం వల్లనేభారతీయ ఆధ్యాత్మిక వారసత్వం తరతరాలకు నిలిచి ఉంటుందని వారు సూచిస్తున్నారు.

# పెదకొదమగండ్లలో ఇంటింటికీ టీడీపీ ప్రచారం..!

**- ఆకాశమే హద్దుగా సంక్షేమం, అభివృద్ధి..!**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 28:**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఆకాశమే హద్దుగా సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెదకొదమగండ్ల గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామంలోకి విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటికీ ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి.., ఘన స్వాగతం పలికారు. డీజే మోతలు, తీన్మార్ డప్పు వాయిద్యాలు నడుమ ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో రెండేళ్ల పాలనలో అందించిన సంక్షేమాన్ని, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి డోర్ టు డోర్ తిరిగి వివరించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర



వ్యాప్తంగా ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన గురించి ముద్రించిన కరపత్రాలను గ్రామస్తులకు అందించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ..**

కారంపూడి మండలం సర్వతోముఖాభివృద్ధి కోసం గడిచిన రెండేళ్లలో రూ. 87.40 కోట్లు, సంక్షేమ పథకాలకు రూ.116.28 కోట్లు ఖర్చు చేశామన్నారు. అలానే పెదకొదమగండ్ల గ్రామంలో రూ. 10.40 కోట్లు సంక్షేమానికి, రూ.2 కోట్లు అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేశామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సాగునీటి పంపిణీ కమిటీ చైర్మన్ పగులూరు అంజయ్య, ఎంపీపీ బొల్నెడి శ్రీనివాసరావు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్







మధుసూదన్ యాదవ్, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, పంగులూరు పుల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, శేషగిరిరావు,కోదటి ప్రభాకర్ , కందిమల్ల లక్ష్మయ్య, నల్లపోతుల గంగయ్య, జాస్తి గంగారావు, కోదాటి సీతయ్య, కోదాటి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డా. బిందు ప్రవీణ సూచనలు






**నరసాపురం జులై 28 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

విజ్ఞాన కేంద్రం నుంచి వచ్చిన ఉద్యాన శాస్త్రవేత్త డా. బిందు ప్రవీణ నర్సాపురం మండలంలోని తూర్పు తాళ్లు, చిన్నమైనవానిలంక, సీతారామపురం గ్రామాల్లో రైతులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం సాగులో ఉన్న ఉద్యాన పంటలైన బీర, బెండ, దోసకాయతో పాటు తీగజాతి కూరగాయల ఉత్పత్తి లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్-నీనో ప్రభావం నేపథ్యంలో ఉద్యానపంటలనుసంరక్షించేందుకుఅనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, నీటి వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పురుగులు మరియు వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం బీర, బెండ పంటల తోటలను ప్రత్యక్షంగా పరిశీలించిన డా. బిందు ప్రవీణ, పంటల పరిస్థితిని అంచనా వేసి రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలు అందించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే దిగుబడి, నాణ్యత రెండూ మెరుగుపడతాయని రైతులకు సూచించారు.

# బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్





**నరసాపురం జులై 28 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులకునైట్‌డ్రెస్సులు, టవల్స్, జంబుకానలు, స్వెట్టర్లు, రగ్గులను పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఉన్నతమైన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

అలాగే వసతి గృహంలో విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడంతో పాటు ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యం, విద్యకు ఎలాంటిఆటంకంకలగకుండాచర్యలు తీసుకోవాలని వార్డెన్, సాంఘిక సంక్షేమ అధికారికి సూచించారు. అనంతరం విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించేందుకు వారితో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతతో పాటు వసతి గృహంలోని సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

# చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండిసి.ఐ.టి.యు






**నెల్లూరు, జులై 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మున్సిపల్ పారుశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని,జులై 30న నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, గూడూరు పట్టణ పరిధిలో మంగళవారం వేకువ జామున 5 గంటలకు సి.వి.సి పార్క్,ముత్యాల పేట, కోర్ట్ సెంటర్, మాలవ్య నగర్, మున్సిపల్ కార్యాలయము,మస్టర్ పాయింట్ ల నందు మున్సిపల్ కార్మికులతో సమావేశాలునిర్వహించి,మున్సిపల్
ఉద్యోగులు,కార్మికులు, పట్టణ ప్రజలకు నష్టదాయకమైన ప్రైవేటీకరణ వ్యతిరేకించండి, పట్టణ ప్రజల పైన యూజర్ చార్జీల పేరుతో భారాల మోపుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 975,673, జీవోలను తక్షణమే ఉపసంహరించాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ చేయాలని, సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని పలు డిమాండ్లపై ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఉద్యోగులు,కార్మికులతో పాటు పట్టణ ప్రజానీకం కూడా పెద్ద ఎత్తున పాల్గొని,ఈ నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సి.ఐ.టి.యు కార్యదర్శి బి.వి. రమణయ్య,జిల్లా మున్సిపల్ సంఘ నాయకులు ధారా కోటేశ్వరరావు, గూడూరు మున్సిపల్ సంఘ అధ్యక్షులుమణెమ్మ,కార్యదర్శిభూలోక
మురళి,మహేంద్ర,మున్సిపల్ కార్మికులు జి.మేరీ, గోవిందు, శ్రీనివాసులు, పి.గోపికృష్ణ,నిర్మలమ్మ, ఆనంద్,పెంచలమ్మ, రాజేష్,విజయ్ చరణ్, అరుణమ్మ, నాగమ్మ,శ్రీను మహేష్,మస్తాన్,దేవి, వెంకటేష్, చినచెంచయ్య,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచెరుకూరులో రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, జులై 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామంలో ప్రారంభించారు.
సోమిరెడ్డి మాట్లాడుతూ
రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని
గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.
ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను నేరుగా కలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు, వారి సమస్యలు, అభిప్రాయాలు మరియు స్థానిక అవసరాలను తెలుసుకుంటు ప్రజల నుంచి వచ్చే సూచనలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తాం.
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ సభ్యులు మరియు గ్రామ కమిటీ సభ్యులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలనీ తెలిపారు.

# రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ విజయాలను వివరించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి





**నెల్లూరు, జులై 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
కొడవలూరు మండలం గండవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మరియు ప్రజలకు అందించిన సేవలను వివరించారు.

# నాయకులు,కార్యకర్తలు తలెత్తుకునిధైర్యంగాతిరగండి .

**- కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించండి.**
**- అన్నారెడ్డిపాలెంపంచాయితీ లో రూ. 1.64 లక్షలతో అభివృద్ధి పనులు..**
**- ఇంటింటికి టిడిపి ప్రచారంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



**నెల్లూరు, జూలై 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
కూటమి నేతలు ప్రతి గ్రామంలో తలెత్తుకుని ధైర్యంగా తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మంగళవారం విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెం పంచాయతీలోని భద్రాచలం బీసీ కాలనీలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం సమపాలలో నిర్వహిస్తూ చిన్న హామీలను సుజాత తప్పకుండా నెరవేర్చారన్నారు. అందులో భాగంగా అన్నారెడ్డి పాలెం పంచాయతీలో ఇప్పటివరకు కోటి 64 లక్షల రూపాయలతో డ్రైనేజీలు ఇరిగేషన్ సిసి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వంటి పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కూటమినేతలందరూ ధైర్యంగా గ్రామంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తలెత్తుకుని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. అలాగే కూటమినేతలందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాలలో ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేశామన్నారు. గ్రామాలలో నాయకులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# విజయదశమికి మావుళ్ళమ్మ అమ్మవారికి రూ 35 కోట్లతో స్వర్ణ ఆభరణాలు తయారీ

## భక్తుల సమర్పించిన 23 కేజీల బంగారాన్ని స్వర్ణ వస్త్ర నిధి కమిటి సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం జులై 28 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
విజయదశమికి భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి సుమారు రూ 35 కోట్లు విలువ కలిగిన 23 కేజీల బంగారంతో స్వర్ణ ఆభరణాలు తయారీ చేయనున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి ఇప్పటి వరకు భక్తులు సమర్పించిన 23 కేజీల బంగారాన్ని సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, దేవస్థానం సభ్యుల సమక్షంలో స్వర్ణ వస్త్ర నిధి కమిటి సభ్యులకు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ త్వరలోనే అమ్మవారికి 100 కేజీల బంగారంతో సంపూర్ణ స్వర్ణ వస్త్రాన్ని తయారు చేస్తామని, సుమారు రూ 150 కోట్ల విలువ కలిగిన బంగారంతో స్వర్ణ వస్త్రాన్ని పూర్తి చేస్తామని, గ్రామ దేవతల ఆలయాల్లో స్వర్ణ వస్త్రం గొప్ప చరిత్ర అని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 50 కేజీల బంగారు ఆభరణాలు అమ్మవారికి ఉన్నాయని, ప్రస్తుతం 23 కేజీల బంగారం పలు రకాల ఆభరణాలు తయారు చేయిస్తున్నామని, మరో 27 నుంచి 30 కేజీల బంగారం కావాల్సి ఉందన్నారు. దాతలు భక్తుల సహకారంతో 100 కేజీల బంగారంతో స్వర్ణ వస్త్రాన్ని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్ వి రమేష్ బాబు, జెఈవో పల్లంరాజు, అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అమ్మవారికి 3 వేల మంది భక్తులు 13 కేజీల బంగారం, బిస్కెట్ రూపంలో కేజీ 378 గ్రాములు, కాయిన్స్ రూపంలో 5 కేజీల 323 గ్రాములు, హుండీల ద్వారా 980 గ్రాములు, 2 కేజీల 139 గ్రాముల బంగారం విరాళంగా అందించారన్నారు. మొత్తం 23 కేజీల 139 గ్రాముల బంగారం భక్తులు సమర్పించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, ఆయా దేవాలయాల ఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకుపర్తి భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి గిరిజన రైతులకు న్యాయం చేయాలి:

## తెలుగు దేశం గుమ్మకొట భూత్ ఇంచార్జి సూర్ర వెంకటేష్



**అనంతగిరి, జనసముద్రం న్యూస్ జూలై 29:**
అనంతగిరి మండలం గుమ్మకొట పంచాయతీ శంకుపర్తి రెవెన్యూ గ్రామంలో సుమారు 120 ఎకరాల గిరిజన భూములకు సంబంధించిన వివాదంపై ప్రభుత్వం, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణ చేపట్టి గిరిజన రైతులకు న్యాయం చేయాలని గుమ్మకొట పంచాయతీ తెలుగు దేశం పార్టీ బూత్ ఇన్‌చార్జి సూర్ర వెంకటేష్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూముల వివాదంపై బాధిత రైతులు అధికారులను ఆశ్రయిస్తూ, పలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్యకు ఇప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. ప్రస్తుతం ఈ కేసు ఆర్డీవో కోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో, కొందరు వ్యక్తులు అమాయక గిరిజన రైతులను మాయమాటలతో నమ్మించి రహస్యంగా సంతకాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.
కొంతమంది రైతులకు ₹5,000 నుంచి ₹10,000 వరకు నగదు ఇచ్చి, వారి హక్కులకు భంగం కలిగించేలా పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.
ఈ వ్యవహారంలో కొందరు వ్యక్తులపై గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో, సంబంధిత శాఖలు ఎలాంటి రాజకీయ లేదా ఇతర ప్రభావాలకు లోనుకాకుండా పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
అలాగే, ఈ భూ వివాదం గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఆర్డీవో కోర్టు పరిధిలోకి వెళ్లిందని పేర్కొన్నారు. అప్పట్లో ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా కుంభ రవిబాబు ఉన్నప్పటికీ, సమస్యకు తగిన పరిష్కారం లభించలేదని, గ్రామస్తుల సమస్యలు పెండింగ్‌లోనే మిగిలిపోయాయని సూర్ర వెంకటేష్ విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం ఈ కేసును ప్రాధాన్యతతో పునఃపరిశీలించి, ఆర్డీవో కోర్టులో విచారణను వేగవంతం చేసి గిరిజన రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.
అలాగే, అరకు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి డా. సియ్యారి దొన్ను దొర, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఈ అంశంలో ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని శంకుపర్తి గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.
శంకుపర్తి గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు తరతరాలుగా సాగు చేస్తున్న భూములపై వారికి చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని పేర్కొన్న ఆయన, గిరిజనుల భూములను పరిరక్షించే చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి కొత్త ఒప్పందాలు, రిజిస్ట్రేషన్లు లేదా సంతకాల ఆధారంగా భూ బదిలీలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అలాగే, రైతుల నుంచి ఎవరైనా బలవంతంగా లేదా ప్రలోభాలకు గురిచేసి సంతకాలు తీసుకుని ఉంటే, వాటి చట్టబద్ధతను పరిశీలించి, అవసరమైతే వాటిని రద్దు చేయాలని కోరారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
రెవెన్యూ శాఖ, ఐటీడీఏ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా సమగ్ర దర్యాప్తు నిర్వహించి, గిరిజన రైతుల హక్కులను పరిరక్షిస్తూ వారికి న్యాయం చేయాలని సూర్ర వెంకటేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు లో డీఎస్సీకి వ్యతిరేకం గా జరిగిన నిరసన ర్యాలీ కి భారీ స్పందన తో విఆర్సి సెంటర్ కిక్కిరిసింది

**- నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిఇతర నియోజకవర్గ ఇంచార్జిలు విద్యార్థులు యువత ఆధ్వర్యంలో**
**- వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొనితమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు.**
**- డీఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా, సి.బి.ఐ విచారణ కోరుతూ రోడ్డెక్కి పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసన**
**- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతియువత విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని యువత డిమాండ్.**
**- ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొన్నారు.**








**నెల్లూరు, జులై 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ,లోకేష్ రాజీనామా చేయాలంటూ విద్యార్థులు, యువత,నినాదాలతో ర్యాలీ నువ్వెత్తు ఉద్యమంలో ఎగిసింది.
వి ఆర్ సి సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని డీయస్సీ పేపర్ లీక్ పై మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ కదం తొక్కారు.
కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను వంచనకు గురిచేసిందని కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థులు యువతకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఈ రోజు విద్యార్థులు, యువతను రోడ్లపైకి నెట్టారని అన్నారు. మెగా డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ జరిపించి.. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతూ టీచర్ ఉద్యోగాలను అమ్ముకున్న చరిత్ర లోకేష్ దని అన్నారు. ఎలాంటి అర్హత లేని వారికి టీచర్ ఉద్యోగాలు కట్టబెట్టి విద్యావ్యవస్థ విలువలను మంత్రి లోకేష్ దిగజార్చారని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ని అక్రమాలమయంగా మార్చిన మంత్రి నారా లోకేష్ తక్షణమే,తన పదవికి రాజీనామా చేయాలన్నారు.స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన టీచర్ ఉద్యోగాలన్నీ అక్రమమని,దీనిపై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈరోజు మెగా డీఎస్సీ పేరుతో లక్షలాదిమంది నిరుద్యోగులను ప్రభుత్వం, మోసం చేసి వారి కడుపు కొట్టిందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, వత్తి దీవెన నిధులు గురించి, ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి.. ఇంతవరకు ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతి అమలు చేయలేదన్నారు. అర్హత పేరుతో చాలామంది తల్లులకు తల్లికి వందనం నిధులు ఎగ్గొట్టారని ధ్వజమెత్తారు. డీఎస్సీ పేపర్ లీక్ పై మంత్రి లోకేష్,రాజీనామాతో పాటు విద్యార్థులు యువతకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిపై,మరింత దూకుడుగా ఉద్యమిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10వ వార్డు లోని 63వ బూత్ లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం" కార్యక్రమం







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూలై 28;**
మాచర్ల టౌన్ లో మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు మాచర్ల అభివృద్ధి ప్రధాత జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతం కావాలని మంగళవారం శ్రీశైలం రోడ్ లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పదో వార్డులోని 63వ బూత్ నందు ప్రజలకు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల గురించి, రెండేళ్ల లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ బాషా,వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ, చల్లా నాగమణి, వార్డు అధ్యక్షుడు జంధ్యాల సత్యనారాయణ, వార్డు వైస్ ప్రెసిడెంట్ బత్తుల భవాని శంకర్, వార్డ్ యూత్ అధ్యక్షుడు పత్తిపాటి నాగేంద్ర, వార్డు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జూలై 30వ తేదీన ఛలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.

## సి ఐ టి యు లక్ష్మీనారాయణ సీఐటీయూ జిల్లా కోశాధికారి.



**జనసముద్రం న్యూస్ అమడగూరు 28/07/2026**
అంగన్వాడీకార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూముందుఏపీ అంగన్వాడీవర్కర్స్& ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో కరపత్రాలనువిడుదలచేశారు. ఈ సందర్భంగాసీఐటీయూజిల్లాకోశాధికారి లక్ష్మీనారాయణ అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు కార్యదర్శి మణిమల, రంగమ్మ నాయకులు మాట్లాడుతూ జూలై 30, 31,వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2026 జులై 30 తేదీన సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో కలెక్టరేట్ కార్యక్రమంలో మున్సిపల్, అంగన్వాడీ, ఆశ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మనిమాల రంగమ్మ కిష్టమ్మ, అరుణమ్మ పద్మావతి, రమాదేవి, స్వాతి, సరస్వతి, కవిత,అంగన్వాడీ కార్మికులు సీఐటీయూ నాయకులు కుళ్లాయప్ప, కేశవ, సుధాకర్, రమేష్, కార్మికులు నాయకులు పాల్గొన్నారు

# మండలంలో విస్తృతంగా టిడిపి ఇంటింటి ప్రచారం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 28:**
ఒంటిమిట్ట మండలంలో మంగళవారం కూటమి ప్రభుత్వం రెండేళ్లు ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమం పథకాలనుతరపున విస్తృతంగా టిడిపి నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఒంటిమిట్ట మండలంలో కొండ మాచుపల్లి కొత్త మాధవరం నర్వకాటి పల్లె మంటపంపల్లె తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వ 2 ఏళ్ల పాలనలో సంక్షేమ ఫలాలను ఇంటింటికి వివరించిన జడ్పిటిసిఅద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య టిడిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు తదితరులు ప్రచారం చేశారు. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లిలో డోర్ టు డోర్ కార్యక్రమంలి67 68 బూత్ లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఈరోజు ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "డోర్ టు డోర్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ చమ్మార్తి జగన్మోహన్ రాజు గారు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ నాయకత్వంలో గత 2 ఏళ్లలో అమలైన సంక్షేమ పథకాలను వివరించారు.

ప్రజలకు వివరించిన ముఖ్య పథకాలు: 1. తల్లికి వందనం – ప్రతి పాఠశాల విద్యార్థికి ₹15,000

2. దీపం 2.0 – సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

3. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లి – వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ₹4000

4. రైతు భరోసా – ఎకరాకు ₹20,000 ఆర్థిక సహాయం

5. అమ్మ ఒడి – తల్లులకు విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం

6. ఆడబిడ్డ నిధి – ఆడపిల్లలకు 18 ఏళ్ల వరకు ఆర్థిక భరోసా

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పథకాలను తిరిగి ప్రారంభించి, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నాం. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికే ఈ డోర్ టు డోర్ కార్యక్రమం" అని తెలిపారు.

గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేసి, తమకు అందుతున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలను నాయకులకు వివరించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ 2 ఏళ్ల విజయాల కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ఇంచార్జితుమ్మలగుంట ఈశ్వరయ్య ఎంపీటీసీసుంకేసుల టిడిపి నాయకుడు బొబ్బిలి రాయుడు భాష నామాల వెంకటయ్య పొట్టేటి రాజారెడ్డి కమతం చంద్రమౌళి నాయుడు బూత్ కన్వీనర్ కార్యదర్శిఆలూరు వెంకటసుబ్బయ్య శివ యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ నాయుడు కమతం పొన్ను ప్రతాపరెడ్డి బొమ్మవరం సునీల్ కుమార్ రెడ్డి శిమంటపంపల్లి పంచాయతీ రి, కూటమి నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాచర్ల పట్టణం లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార" కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 28;**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం మాచర్ల పట్టణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు పాల్గొని డోర్ టు డోర్ తిరిగి రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# ప్రజా ఆమోదయోగ్యం రెండు సంవత్సరాల కూటమిపాలనగాలివీడు సురేందర్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 28**
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో నీ కసిరెడ్డి గారి పల్లి గ్రామం లో ఈరోజు రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమంపై కూటమి ప్రభుత్వం లో భాగంగా పోలింగ్ బూత్ నెంబర్ 37 కు కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి విజయాలను వివరించి వీటిని ప్రజల్లో తీసుకెళ్లాలని రామాపురం మండలం టీడీపీ అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ సంక్షేమశీ,అభివృద్ధి విషయంలో ప్రజా ఆమోదం కూటమి ప్రభుత్వానికి ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పప్పిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అలాగే గ్రామంలో నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డోర్ టు డోర్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 28.**
లక్కిరెడ్డిపల్లి మండలశీ చౌటుపల్లి గ్రామంలో ఉదయం 7 గంటల నుంచిబూత్ నెంబర్ 32 వడ్డేపల్లి నందు డోర్ టు డోర్ కార్యక్రమశీలో . మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పాల్గొన్నారు ఈ రెండు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని రాబోయే మూడు సంవత్సరాలలో జరగబోయే అభివృద్ధిని మరియు సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి కరపత్రాలు అందజేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీపీ ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గంతో పాటు లక్కిరెడ్డిపల్లె కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు ఇప్పటికే లక్కిరెడ్డిపల్లె చుట్టుపక్కల గ్రామాలలో 90% రోడ్లు పూర్తయినాయని, అలాగే శ్రీ శక్తి పథకం తల్లికి వందనం వంటి పథకాలతో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు గా మార్చుకొని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తూ ప్రజల మన్నలు పొందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర యాదవ్ రౌతు శంకర్ తిరుపతి శ్రీరాములు గంగాధర అంగడి రమణయ్య వెంకటేష్ యుగంధర్ కోనేటి శ్రీనివాసులు ఆదిమూలం గంగయ్య అన్నయ్య మరియు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం విజయవంతం కావాలి : నవులూరి శివారెడ్డి



**నవులూరి శివారెడ్డి,అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 28;**
రెండేళ్ల పాలన లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో టీడీపీ పార్టీ చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం విజయవంతం కావాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ డోర్ టు డోర్ తిరుగుతున్న ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు, యూనిట్ ఇంచార్జ్ లకు, బూత్ ఇంచార్జ్ లకు శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోనె సిద్దమ్మ మృత దేహానికి నివాళు లర్పించిన యనమల మదన్ మోహన్



**క్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 28**
లక్కి రెడ్డిపల్లిమండలం అప్పకొండయ్యగారి పల్లి గ్రామం చింతకుంటవారి పల్లి కి చెందిన టిడిపి కార్యకర్త బాబు మేనత్త బోనె సిద్ధమ్మ చనిపోయిన విషయం తెలుసుకొని ఆమె పార్థివ దేహానికి నివాళు లర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, రిజ్వాన్, ఉమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు: డా షఫీ నాయక్





**జనసముద్రం న్యూస్ జులై 28**
లక్కిరెడ్డిపల్లి:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలకు చేరువయ్యేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు లక్కిరెడ్డిపల్లి మండలంలోని 17వ వార్డులో ప్రత్యేకంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎమ్.డి. షఫీనాయక్ ఆధ్వర్యంలో నాయకులు ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎమ్.డి. షఫీనాయక్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... గడచిన రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా భరోసానిస్తూ చేయూతనందించడంతో పాటు, విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందుతున్న తీరును ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వీరిలో మల్లి ,అమీర్ భాషా, పక్కీరయ్య, అశోక్, కాంట్రాక్టర్ రాజు, చంద్ర, భాస్కర్ రెడ్డి, చల్లా శ్రీనివాసులు,మల్లీ భాను తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి సునీత



**మొగల్తూరు జూలై 28 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు, సేరేపాలెం గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను నలుగురు బాధితులకు ఆరు లక్షల 50 వేలు విలువచేసే చెక్కులను మంగళవారం నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత బాధితుల ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, మొగల్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మైలా బత్తుల రాంబాబు, సేరేపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు కొండేటి తాతాజీ, మొగల్తూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు మెండు రాజేష్ కుమార్, లక్కు బాలాజీ, దేశంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 86వ బూత్ లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 28;**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 86వ బూత్ లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరికీ వివరించటం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్ రెడ్డి), 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు, దొండా వీరాంజినేయులు, రెంటాల పుల్లారావు మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# నల్గొండ జిల్లాలో సారా ఏరివేత దాడులు

## .4 కేసులు నమోదు, 2 మంది అరెస్ట్, 600 లీటర్ల వాష్ ధ్వంసం




**జన సముద్రం న్యూస్ జులై 28 దేవరకొండ. జిల్లా. నల్గొండ నల్గొండ/దేవరకొండ**

నల్గొండ డీపీఈఓ ఆదేశాల మేరకు దేవరకొండ ఎస్‌హెచ్‌ఓ, నల్గొండ ఎస్‌హెచ్‌ఓ, నాంపల్లి ఎస్‌హెచ్‌ఓలు సంయుక్తంగా కొండా మల్లెపల్లి పోలీస్ స్టేషన్, దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తింపు దాడులు నిర్వహించారు ఈ దాడులు మేగ్య తాండ, పన్ని తాండ, అంఘోత్ తాండ, కేశ్య తాండ, మర్రిచెట్టు తాండ ప్రాంతాల్లో జరిగాయి

.దాడుల్లో గుర్తించిన వివరాలు

1. నమోదైన కేసులు: 04
2. అరెస్టైన వ్యక్తులు: 02
3. స్వాధీనం చేసుకున్న ఐడి మద్యం:04 లీటర్లు
4. ఘటనా స్థలంలో ధ్వంసం చేసిన ఎఫ్‌జె వాష్:600 లీటర్లు
5. స్వాధీనం చేసుకున్న బెల్లం:180 కిలోలు
6. స్వాధీనం చేసుకున్న పటిక:40 కిలోలు
7. బాండ్‌ఓవర్ చేసిన వ్యక్తులు:03

అక్రమ మద్యం తయారీ, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

# వర్షిని కంపెనీపై".. రాజకీయ నాయకుల పాచికలు విఫలం...!!?

**గ్రామ ప్రజల డిమాండ్లు తీర్చడానికి మేము సిద్ధం... "వర్షిని యాజమాన్యం"..!**


**"పరిమిషన్ లేని టెంటు".. పోలీసుల చొరవతో తీసేసిన గ్రామస్తులు..!!**

**ప్రత్యక్షంగానూ... పరోక్షంగాను... 200 మందికి జీవనోపాధి కల్పిస్తున్న కంపెనీని.. ఇబ్బంది పెట్టొద్దు అయ్యా..!!**

**కూటమి ప్రభుత్వం జీవనోపాధి కల్పించడానికి ఎక్కడెక్కడో ఉన్న కంపెనీలను తీసుకొస్తుంది..! కానీ ఇక్కడ నాయకులు తమ స్వలోభాల కోసం, ఉన్న వాటిని ఇబ్బంది పెట్టటం, మా జీవనోపాధిని, మరియు కడుపు కొట్టడం ఎంత మాత్రం సబబు..!! ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి, నారా లోకేష్, తిరుపతి జిల్లా కలెక్టర్ వారు..!!**







**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**జూలై 28 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లి గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి వర్షిని కంపెనీ వల్ల పొల్యూషన్ ఎక్కువగా వస్తుందని గ్రామస్తులు అడ్డుకోవడం.. వర్షిని కంపెనీ తిరుపతి ఆకౌంటు మేనేజర్ మరియు లోకల్ కంపెనీ మేనేజర్ వచ్చి వారి డిమాండ్ ను అడగడం జరిగింది.. గోవిందం పల్లి గ్రామం దాదాపుగా 150 కుటుంబాలు ఉండగా వర్షిని కంపెనీ వద్దకు ఐదు నుండి పదిమంది మాత్రమే వచ్చి వర్షిని కంపెనీ లోపల స్థలములో టెంటువేసి లోపల లోడింగ్ అవుతున్న లారీని నిలిపి రాళ్లు అడ్డుపెట్టి రెండు రోజులుగా వాళ్ళు యొక్క రెండు ప్లాట్లు ఎటువంటి పనులు జరగనీయకుండా అంతరాయం ఏర్పరచడం జరిగిందంటూ చెప్పుకొచ్చారు.. పోలీసువారి నుంచి ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా టెంటు వేసి కంపెనీ వెహికల్ ని ఆపడం సబబు కాదంటూ వర్షిని కంపెనీ వారు వాపోయారు.. ఈ కంపెనీ తరఫున పనిచేస్తున్న వర్కర్లు దాదాపుగా 200 మంది పైచిలుక జీవనోపాధికి ఇబ్బంది జరగడం జరిగిందంటూ వర్కర్లు చెప్పుకొచ్చారు...!!

**వివరాల్లోకి వెళితే:-** మంగంపేట– బొమ్మ వరం రహదారిలో వర్షిని కంపెనీ ఉంది.. ఇరువైపులా గ్రామానికి 100 మీటర్ల దూరంలో అనేక మిల్లులు క్రషర్ మిల్లులో పొల్యూషన్ ఎక్కువగా వస్తున్న మిల్లులు ను ఆపకుండా.. గ్రామానికి 700 మీటర్ల దూరంలో ఉన్న వర్షిని స్టాక్ పాయింట్ అడ్డుకోవడం ఎంత మాత్రం సమంజసము అంటూ వర్కర్లు చెప్పుకొచ్చారు.. అంతేకాక దీని వెనక లోకల్ రాజకీయ నాయకుడు అండదండలతో కొంతమంది వ్యక్తుల చేత వాళ్ళ "సొలాబాల" కోసం "తాయిలాలు" కోసం వీరిని ఎర్రగా వేసి కంపెనీని ఇబ్బంది పెట్టాలని కోణంలో చేస్తున్నారంటూ కొంతమంది వర్కర్లు మరియు చోటామోటా కంపెనీ వర్కర్లు చెప్పుకుంటూ గుసగుసలు పడడం గమనారహం... ఇప్పటికే కొంత మొత్తాన్ని అందజేసినట్టు అది చాలదు అని వెనక్కి పంపినట్టు మంగంపేట పరిధిలో ఉన్నటువంటి వ్యాపారస్తులు వర్కర్లు ఆపరేటర్లు గుసగుసలు పడుతూ చెప్పుకోవడం గమనార్హం.. దాదాపుగా 40 మిల్లులు , రెండు మూడు కసర మిల్లులు, పది ప్లాట్లు దాకా ఉండగా ఒక్క వర్షిని ప్లాట్లు లో మాత్రమే పొల్యూషన్ వస్తుందా..? అంటూ ప్రజలు, లారీ ఓనర్లు, వర్కర్లు, మిల్లులు ఓనర్లు, ఆశ్చర్యంగా నవ్వుకుంటూ గుసగుసలు పడుతూ చెప్పుకుంటున్నారు అంటూ వినికిడి... ఈ విషయము గ్రామస్తుల పెద్దమనుషులు వరకు చేరగా గ్రామ పెద్ద మనుషులు వచ్చి వారికి రైతులుకు, మరియు గ్రామానికి , గ్రామ ప్రజలకు ఆరోగ్య సమస్యలను తీర్చాలని స్పీడ్ బ్రేకర్లు వేపియాలని మీ కంపెనీ యొక్క రాకపోకలు దారిని మార్చుకోవాలని కంపెనీ యాజమాన్యానికి సూచించడం కంపెనీ లెటర్ ప్యాడ్ లో ఈయన డిమాండ్ ను తెలియజేయడం వాటికి సరేనని ఒప్పుకోవడం జరిగింది అంటూ గ్రామస్తులు చెప్పుకొచ్చారు..

# మంగంపేట లారీల మజాకా.. "ఆర్టీవో" సారూ..?

**- ఫిట్నెస్, సరైన పత్రాలు లేకుండా ముగ్గురాయి తరలింపు ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది...?**

**- పత్రాలు లేని లారీలు ఇంజన్ నెంబర్లకి చేసి నెంబర్లకి బండి పత్రాలకి సంబంధం లేకపోవడం..?**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**జూలై 28 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబుళవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండీసీ నుండి ముగ్గురాయి కొనుగోలు చేసి ఎక్స్పోర్ట్ కంపెనీలకు తరలించే వాహనాలకు సరైన పత్రాలు, ఫిట్నెస్ లేకుండా తరలిస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... ఏపీఎండీసీ సంస్థ నుండి ముగ్గురాయి కొనుగోలు చేసి పెద్ద కంపెనీలకు, ఎగుమతిదారు కంపెనీలకు ముగ్గురాయి ని సుమారు 350 వాహనాలు తరలిస్తున్నాయి. వాటి లో దాదాపు 170 వాహనాలకు ఆర్.సి, ఫిట్నెస్ సర్టిఫికెట్ , పర్మినే ట్, పొల్యూషన్,

ట్రాన్స్పోర్ట్ అనుమతి, ఇన్సూరెన్స్ వంటి లేకుండా లారీలు లోడింగ్ కు వస్తున్నాయని తెలిపారు... గత మూడు రోజుల క్రితం నుండి ఏపీఎండిసి సిపిఓ గోపీనాథ్, ఫిట్నెస్ చెకింగ్ అధికారులు ముగ్గురాయి తరలించే అన్ని రకాల అనుమతి పత్రాలు ఉంటేనే లోడింగ్ కు అనుమతిస్తామని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. కుటుంబ బ్రతుకు దెరువుకోసం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఔత్సాహికులు ఒకటి,రెండు లారీలను ఏర్పాటు చేసుకోగా, లిమిటెడ్ కంపెనీలకు చెందిన ట్రాన్స్పోర్ట్ వ్యాపారాలు నిర్వహించేవారు, పదుల సంఖ్యలో వాహనాలు నడుపుతున్నప్పటికీ సరైన పత్రాలు లేకపోవడం మంగంపేటలో తీవ్రమైన ప్రజల్లో విమర్శ నియాంశంగా తయారయింది... ఏపీఎండీసీ సంస్థ నిబంధనలు , రోడ్డు భద్రత నియమాల ప్రకారం యాజమాన్యాలు నడుచుకోవాలని చెబుతున్నప్పటికీ కొంతమంది అదృశ్య శక్తులుగా మారి సంస్థ అధికారులపై కూటమి ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిళ్లు తీసుకువచ్చి వాహనాలకు అనుమతులు ఇవ్వాలని చెబుతున్నారని బాహాటంగా విమర్శిస్తున్నారు... సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగితే వాహన డ్రైవర్లు ప్రమాదం బారిన పడిన కుటుంబాలకు, ఎవరు న్యాయం చేస్తారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు... లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాలతో అటు ఆర్టీవో ఇటు ఏపీఎండిసి యాజమాన్యం కుమ్మక్కై మామూళ్ల మత్తులో కూర్కుపోయి ఫిట్నెస్ లేని బండ్లను ఏపీఎండిసి సంస్థలో లోడింగ్ ఇస్తున్నారని ప్రజలలో బహిరంగ గా విమర్శలు వస్తున్నాయన్నారు, వీళ్ల వల్ల ఫిట్నెస్ లేని వాహనాల డ్రైవర్లకు ప్రమాదాలు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత ఏపీఎండిసి యాజమాన్యం భరించాల్సిందేనని ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటికైనా అధికారులు నిద్రలేచి వాహన తనిఖీలను క్షుణ్ణంగా పరిశీలించాలని... పేపర్ల లేని డ్రైవర్ ఒక లైసెన్స్ లేని ఫిట్నెస్ లేని వాహనాలను అక్కడకక్కడే సీట్ చేయాలని ఆర్టీవో గారిని ప్రజలు, మేధావులు, కోరుతున్నారు...

# హెక్టగుడ రచ్చబండ వివాదం.

**- క్షేత్రస్థాయి విచారణ జరపాలి.**

**- అనంతగిరి ఏవోకు వినతిపత్రం సమర్పించిన జనసేన నాయకులు**



**అనంతగిరి, జనసముద్రం జూలై 29**

ఎగువశోభ పంచాయతీ హెక్టగుడలో మిత్రపక్షాలకు కనీస సమాచారం లేకుండా రచ్చబండ ప్రారంభోత్సవం నిర్వహించిన ఉదంతంపై జనసేన పార్టీ తమ నిరసనను మరింత ఉధృతం చేసింది. ఈ వ్యవహారంలో జరిగిన నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి మండల జనసేన పార్టీ నాయకులు మండల పరిషత్ అధికారి (ఏవో) గారికి వినతిపత్రం సమర్పించారు.రచ్చబండ ప్రారంభోత్సవంలో పారదర్శకత లోపించిందని, నిధుల వినియోగంలో నిజాలను దాచిపెట్టేందుకే మిత్రపక్షాలకు సమాచారం ఇవ్వకుండా దొంగచాటుగా ఈ కార్యక్రమాన్ని కానిచ్చేశారని జనసేన నాయకులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా ధనంతో జరిగే కార్యక్రమాలను ఏకపక్షంగా నిర్వహించడం కూటమి ధర్మానికి విరుద్ధమని వారు స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో అనంతగిరి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి, కార్యదర్శి లక్ష్మణ్, ముఖ్య నాయకులు బొంజు బాబు, రామరాజు, జమ్మరావు, మరియు చిన్న మధు తదితరులు ఉన్నారు.

# ఉమ్మెడ గ్రామంలో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**జనసముద్రం ప్రతినిధి జడల గంగాధర్28**

నందిపేట మండలం ఉమ్మెడ గ్రామంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఉమ్మడి గ్రామంలో వెన్న మురళి గారు మరణించిన వార్త తెలియగానే జీవన్ అన్నగారు ఈరోజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల సాగర్ గ్రామ అధ్యక్షుడు భూమేశ్వర్ రాముడా మురళి మైనార్టీ నాయకులు అజీమ్ జడలగంగాధర్ మురళి ఉప్పరి దర్శనం కాసుకంటి మురళి బుచ్చా నరేష్ కే చిన్ను దమ్ము మహేష్ మరియు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గుండె నొప్పితో వ్యాయామ ఉపాధ్యాయుడు చింతలపూడి యుగంధర్ మృతి సి పి ఆర్ చేసిన ఫలితం దక్కలేదు.



**జనసముద్రం న్యూస్ జులై:28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ మండలం దేగల మడుగు గ్రామం వద్ద**

కాకర్ల ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చింతలపూడి యుగంధర్ (55) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు

పాఠశాల విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తుండగా దేగల మడుగు ఆంజనేయ స్వామి గుడి వద్ద మంగళవారం సాయంత్రం నాలుగు గంటల ముప్పై నిమిషాల సమయంలో గుండెనొప్పి వచ్చి కిందపడిపోయారు వెనుక ఆటోలో వస్తున్న తోటి ఉపాధ్యాయురాలు కళ్యాణి బంధువు కృష్ణ లు గమనించి సి పి ఆర్ చేసి 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు

ఈ ఘటనపై మృతుని సోదరుడు చింతలపూడి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుజాతనగర్ ఎస్సై ఎమ్ రమాదేవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం ,జూలై 29,2026

# నిమ్మ రైతులకు వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం

**నెల్లూరు, జులై 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్ నినో కారణంగా నిమ్మ తోటలు దెబ్బతినే అవకాశం ఉన్నందున భారత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మ రైతులకు వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం అందజేయుచున్నది. నెల్లూరు జిల్లాలోని ప్రతి నిమ్మ రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి ఏమి వి సుబ్బారెడ్డి గారు తెలిపారు. భీమా కలిగి ఉన్న సమయంలో వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలివేగం మరియు సాపేక్ష తేమ కారణంగా నిమ్మ పంట నష్టపోయినట్లు అయితే రైతలకు హెక్టార్ కు రూ.1,20,000/- భీమా అందించబడుతుంది. రైతులు ఒక ఎకరాకు ప్రీమియం చెల్లించవలసిన ధర రూ.2,429/- మాత్రమే. రైతులు భీమా చేయించుకోవటానికి తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా వారి యొక్క ఆధార్, భూమి కౌలు కార్డ్ , పంట వేసిన ధ్రువపత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాన్ని సమర్పించి ఆన్లైన్ ద్వారా పేమెంట్ చెల్లించి రశీదు పత్రం పొందవచ్చు. బ్యాంకు ద్వారా నిమ్మ పంట మీద రుణాలు తీసుకున్న రైతులు నిమ్మ పంట భీమా ఎంపిక పత్రాలను సమర్పించినట్లయితే వారు ఈ భీమా పథకంనకు అర్హత పొందుతారు.

ఈ నిమ్మ పంట భీమా పథకంను ఇఫ్కో- టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు అమలు చేయిచున్నారు. ఈ పంటల భీమా పథకంనకు చివరి తేది జూలై 31 వరకు పొడిగించటమైనది. ఈ పంట భీమా పథకంనకు సంబంధించి దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందిని గాని లేదా ఉద్యాన అధికారిని గాని సంప్రదించవలయును.

# అభివృద్ధి పనులకు శ్రీకారం.. విద్య, మహిళా సంక్షేమం, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి





**మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్, ప్రతినిధి**
**పెద్ద వంగర (జులై 28)**

మండలం చిన్నవంగర గ్రామంలో సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. విద్య, మహిళా సాధికారత, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో రూ.50 లక్షల వ్యయంతో అదనపు మరమ్మతు పనులకు, రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి, అలాగే రూ.14 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులమ్మ,
ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,మహిళాసంఘాలసభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి శంకుస్థాపన





**మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్, ప్రతినిది**

పెద్దవంగర (జులై 28)మండలం చిట్యాల గ్రామంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ, నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈదురు బుచ్చమ్మ , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొని అభివృద్ధి పనుల ప్రారంభాన్ని స్వాగతించారు.

# రాంపూర్(సంగాయపల్లి) గ్రామంలో ఘనంగా నిర్వహించిన "జలసిరి" గ్రామసభ





**జనసముద్రం న్యూస్, / తలకొండపల్లి :**

తలకొండపల్లి మండలం రాంపూర్(సంగాయపల్లి) గ్రామంలో ఘనంగా జలసిరి గ్రామసభను నిర్వహించారు ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించగా ప్రత్యేక అధికారిగా అగ్రికల్చర్ ఎఈఓ అనిత మరియు సెక్రెటరీ రవీందర్ గ్రామ అభివృద్ధి జలసంరక్షణ గురించి ప్రజలతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న ఇంటింటికి ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోక్ పిట్స్ ప్రతి రైతుకు పంట కుంటలు ప్రతి గ్రామానికి ఊట కుంటలు వంటి జల సంరక్షణ భూగర్భ జలాల పెంపునకు సంబంధించిన కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ సెక్రెటరీ రవీందర్ ఏఈఓ అనిత ఉప సర్పంచ్ ఆంజనేయులు వార్డు సభ్యులు సునీత లాలమ్మ చంద్రకళ మధు రాము నరేష్ జంగిలి రమేష్ మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య మాజీ ఎంపీటీసీ భీమమ్మా యాదయ్య మాజీవార్డుసభ్యుడు ఆంజనేయులు ముదిరాజ్ సొసైటీ సెక్రెటరీ శేఖర్ మహిళ సంగం సి సి పీల్డ్ అసిస్టెంట్ అంఘన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ అధికారులు రైతులు గ్రామ పెద్దలు యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మెగా డీఎస్సీ కాదు! ధగా డీఎస్సీ ...!!







- అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి - మహా ధర్నాలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్
- అన్నమయ్య జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన వైయస్సార్ సిపి శ్రేణులు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూలై 28:-**

విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ2025లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు. మిషన్ కాంపౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసి, డీఎస్సీ2025 నియామక ప్రక్రియపై వ్యక్తమవుతున్న అనుమానాలు, అక్రమాల ఆరోపణలపై స్వతంత్రంగా సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యా కానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి పథకాలను సకాలంలో అమలు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా తంబళ్లపల్లె శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత జీవితాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా శాఖా మంత్రి లోకేశ్ డిఎస్సి సక్రమ నిర్వహణలో విఫలం చెందారని అక్రమాలకు ఆయనే బాధ్యత వహించి రాజీనామా చేయాలని ప్రజలు కోరుతున్నారని, విద్యా వ్యవస్థ అస్తవ్యస్త గా మారిందని ఆయన విమర్శించారు. మదనపల్లె సమన్వయకర్త ఎస్. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయ నియామకాలు లక్షలాది కుటుంబాల ఆశలకు సంబంధించిన విషయం. అలాంటి ప్రక్రియపై ప్రజల్లో, అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నప్పుడు ప్రభుత్వం వాటిని నివృత్తి చేయాల్సింది పోయి తప్పించుకునే ప్రయత్నం చేయడం సమంజసం కాదు. డీఎస్సీ2025లో జరిగిన ప్రతి అంశంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలి. తప్పు చేయకపోతే విచారణకు భయపడాల్సిన అవసరం ఏముంది?" అని ప్రశ్నించారు. రాయచోటి మాజీ శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను క్రమంగా బలహీనపరిచే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమయానికి పాఠ్యపుస్తకాలు అందడం లేదు. విద్యా కానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి పథకాల అమలులో జాప్యం జరుగుతోంది. హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలి" అని డిమాండ్ చేశారు. మాజీ శాసన సభ్యులు రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని, పచ్చ మీడియా తప్పుడు రాతలతో ప్రజలను మభ్యపెట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయని, విజ్ఞులైన ప్రజలు ఇకపై కూటమి ప్రభుత్వాన్ని నమ్మరని, ఈ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మదనపల్లె మాజీ శాసన సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. "ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేయాలి. యువత ఆశలను అణిచివేసే విధానాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు" అని స్పష్టం చేశారు. మదనపల్లె నియోజకవర్గ పరిశీలకురాలు అనీషా రెడ్డి మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్, హేమంత్, మాజీ మునిసిపల్ చైర్మన్ వి. మనుజా రెడ్డి, జింకా చలపతి, డి.ఉదయ కుమార్, బాబ్‌జాన్, ఎస్ఈసి సభ్యురాలు షమీమ్ అస్లాం, వైఎస్ ఆర్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్. రెడ్డి, రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి కరీముల్లా, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె.ఇర్ఫాన్, రామసముద్రం జడ్పిటిసి సిహెచ్. రామచంద్రా రెడ్డి, నాయకులు కేశవ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, జయరామి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వెలుగు చంద్ర, రాధా కృష్ణ రెడ్డి, ఆవుల మల్లికార్జున, ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, ఎన్.ఇర్ఫాన్ ఖాన్ , ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, శీలం రమేష్ , కొత్తపల్లి మహేశ్ , బీరంగి రేవతి, నక్కా రమాదేవి, పద్మజా రెడ్డి, శారదా రెడ్డి, శ్యామల, అపర్ణ, నాగమణి, ధనలక్ష్మి, మంజుల, అమ్మా జాన్ , బండపల్లి వెంకటరమణ, యూనస్, అనిల్ కుమార్ రెడ్డి, నాగరాజ రెడ్డి, శరత్ రెడ్డి, వేమారెడ్డి, రమణ, నరసింహులు , బాలాజీ, రెడ్డి వీరే గౌడ్, బొమ్మిశెట్టి మధు, చరణ్, షేక్ జబి, ఈశ్వరయ్య, మాధవ రెడ్డి, ఆవుల సోమశేఖర్ రెడ్డి, సాంబశివా రెడ్డి, మజ్జిగ కేశవ యాదవ్, ఆవుల విశ్వనాథ్, చీకలబైలు చంద్ర, చలపతి, సత్తార్, ఫక్రుద్దీన్, తాళే సుబ్రహ్మణ్యం, సమద్, సాధిక్, షానవాజ్ మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్2026 క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు







**ఏలూరు జిల్లా జనసముద్రం న్యూస్, ఇంచార్జ్ ,జీలుగుమిల్లి**

అమరావతి ఛాంపియన్‌షిప్2026లో భాగంగా జీలుగుమిల్లి మండలం బర్రింకాలపాడు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడాస్ఫూర్తి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయిలోప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి. రామకృష్ణ, విరాట్, పీడీ రమేష్, ఎంఈఓలు శ్రీనివాస్, బుచ్చయ్య, కోఆర్డినేటర్లు, కూటమి నాయకులు బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, రూపా సత్యనారాయణ, శేఖమూడి సాయి, రాయి సుబ్బారావు, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, శౌంరి రామకృష్ణ, చిర్రి నాగరాజు, మద్దాల రమేష్, మందపాటి సూర్య, చప్పిడి హరికృష్ణ, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలగండల్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో అన్నా-అక్క మెంటార్‌షిప్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు ఎ ఐ & డిజిటల్ లెర్నింగ్‌పై సమగ్ర శిక్షణ

**జగిత్యాల జిల్లా జనసముద్రం న్యూస్, ప్రతినిధి**
**జులై,28 (రాయికల్)**

తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "అన్నా-అక్క మెంటార్‌షిప్" టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్ ఐదవ సెమిస్టర్ విద్యార్థులు కరీంనగర్ మండలంలోని ఎలగండల్ తెలంగాణ మోడల్ స్కూల్లో బోధనా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠ్యాంశ బోధనతో పాటు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ), డిజిటల్ లెర్నింగ్, డిజిటల్ లిటరసీ మరియు 21వ శతాబ్దపు విద్యా నైపుణ్యాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆధునిక విద్యా వ్యవస్థలో ఎఐ పాత్ర, విద్యార్థుల స్వయంకృషిని పెంపొందించడంలో ఎఐ ఆధారిత సాధనాల ఉపయోగం, సమర్థవంతమైన అభ్యాస పద్ధతులు, డిజిటల్ వనరుల వినియోగం వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.

విద్యార్థులకు చాగప్ట్ , గూగుల్ జెమినీ , మైక్రోసాఫ్ట్ కాపీలాట్ , కాన్వా ఎఐ గూగుల్ లెన్స్ , గూగుల్ ట్రాన్సలేట్ వంటి ఆధునిక ఎఐ మరియు డిజిటల్ లెర్నింగ్ సాధనాలను విద్యాభ్యాసంలో ఎలా ఉపయోగించుకోవాలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అసైన్‌మెంట్లు, ప్రాజెక్టులు, ప్రజెంటేషన్లు, నోట్స్ తయారీ, భాషా నైపుణ్యాల అభివృద్ధి, పరీక్షల సన్నద్ధత, సృజనాత్మక రచన, సమాచార సేకరణ వంటి అంశాల్లో ఎ ఐ టూల్స్‌ను బాధ్యతాయుతంగా, నైతిక




విలువలను పాటిస్తూ వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు.

అదేవిధంగా డిజిటల్ సేఫ్టీ, సైబర్ భద్రత, తప్పుడు సమాచారాన్ని గుర్తించడం, వ్యక్తిగత సమాచారం రక్షణ, ఎ ఐ ద్వారా వచ్చిన సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించడం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్‌లో ఉన్నత విద్య, పోటీ పరీక్షలు మరియు ఉద్యోగ అవకాశాలకు ఎఐ మరియు డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని వివరించారు.

ఈ కార్యక్రమం డా. పడాల తిరుపతి పర్యవేక్షణలో నిర్వహించబడింది. తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సహకారంతో, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి అంజనేయులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో అన్నా-అక్క మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. మధు రాజేష్, బోటనీ విభాగాధిపతి




ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, ఎర్ర హరీష్, డా. బుంగా తిరుపతితో పాటు కళాశాల మరియు పాఠశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ఎ ఐ మరియు డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను అందించడం ద్వారా వారిని భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడం అన్నా-అక్క మెంటార్‌షిప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, డిజిటల్ అవగాహన, స్వయం అభ్యాస సామర్థ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి మరింత పెరిగిందని వారు తెలిపారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram